ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnol,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 01 సంచిక -292 పేజీలు - 08 వెల - 06/- శుక్రవారం 24 జనవరి 2025

# దావోస్ లో ఏపీ బ్రాండ్

## పలు కంపెనీలతో సిఎం చంద్రబాబు వరుస భేటీలు - వేలకోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు




అమరావతి జనవరి 23( రిపబ్లిక్ న్యూస్) ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలో అత్యుత్తమ స్థానంలో ఉందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఆర్థిక సంస్కరణలు, సరైన సమయంలో సాంకేతికత అందిపుచ్చుకోవాలని సూచించారు. జనాభా వైవిధ్యం, సుస్థిర వృద్ధిరేటు, పటిష్టమైన విధానాలతో పాటు సరైన నాయకత్వంతో ఇండియా బ్రాండ్ బలంగా ఉందని పేర్కొన్నారు. దావోస్‌లో మూడో రోజు సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఎపి బృందం ప్రఖ్యాత కంపెనీల సిఇఒలు, సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. భారత దేశం బ్రాండ్ ఇప్పుడు చాలా స్ట్రాం÷-రగ్ గా ఉందని, దావోస్ లో వివిధ రాష్ట్రాలు పెట్టుబడుల కోసం పోటీపడుతున్నాయని తెలియజేశారు. దేశం కోసం అందరం కలిసి పని చేస్తున్నామని, సిఎంలుగా వేర్వేరు పార్టీలకు చెందినా, ప్రజల కోసం ఐక్యంగా ఆలోచిస్తామని బాబు వివరించారుమిగతాది 2లో...

# ఏపీ నూతన డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా?




అమరావతి జనవరి 23( రిపబ్లిక్ న్యూస్) ఏపీ నూతన డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా నియమితులయ్యే ఛాన్స్ ఉంది. 1992 బ్యాచ్‌కు చెందిన ఆయన ప్రస్తుతం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం డీజీగా బాధ్యతలు నిర్వరిస్తున్నారు. ప్రస్తుత డీజీపీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో హరీష్ గుప్తాను తదుపరి పోలీస్ బాస్‌గా నియమించనున్నట్లు తెలుస్తోంది. తిరుమలరావు ప్రస్తుతం ఆర్టీసీ ఎండీగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పదవీ విరమణ తర్వాత ఆయన్ను ఆ పోస్టులో కొనసాగించే అవకాశం ఉంది.కాగా, సార్వత్రిక ఎన్నికల సమయంలో హరీష్ కుమార్ గుప్తాను ఏపీ డీజీపీగా ఎన్నికల సంఘం నియమించింది. దీంతో కొన్ని రోజుల పాటు ఆయన ఆ పోస్టులో కొనసాగారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరుమలరావును డీజీపీగా నియమించింది. ఆయన పదవీ విరమణ చేశాక సీనియారిటీ జాబితాలో 1991వ బ్యాచ్‌కు చెందిన అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ మొదటి స్థానంలో ఉంటారు. హరీష్ గుప్తా రెండో స్థానంలో ఉన్నారు.

### సరస్వతీ పవర్ ప్లాంట్‌కు కేటాయించిన

# అసైన్డ్ భూముల రద్దు

### ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

అమరావతి జనవరి 23( రిపబ్లిక్ న్యూస్) ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సరస్వతీ పవర్ ప్లాంట్‌కు కేటాయించిన అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసింది. సరస్వతీ భూముల్లో అసైన్డ్ ల్యాండ్స్ ఉన్నాయన్న అధికారుల నివేదికతో చర్యలు చేపట్టింది. పల్నాడు జిల్లా మాచవరం మండలం వేమవరంలో సరస్వతీ పవర్ ఇండస్ట్రీస్ భూముల రిజిస్ట్రేషన్‌ను క్యాన్సిల్ చేసింది. వేమవరంలో 20 ఎకరాలు, పిన్నెల్లి గ్రామంలో 4.84 ఎకరాల అసైన్డ్ భూమి రిజిస్ట్రేషన్‌ను కలెక్టర్ అరుణ్‌బాబు ఆదేశాలతో అధికారులు రద్దు చేశారు. ఈ మేరకు పిడుగురాళ్ల సబ్ రిజిస్ట్రార్ సురేశ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ భూములు వెనక్కు తీసుకోవాలని ఆదేశించారు. కాగా, పల్నాడు జిల్లా జగన్ కుటుంబానికి సరస్వతీ పవర్ ఇండస్ట్రీస్ భూములు కేటాయించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 1,516 ఎకరాల భూముల్లో అటవీ, ప్రభుత్వ భూములు ఉన్నాయనే ఆరోపణలు వచ్చాయి. చెన్నయపాలెం, వేమవరం, పిన్నెల్లి, తంగెడ గ్రామాల్లో మొత్తం 1,250 ఎకరాలు రైతుల నుంచి సరస్వతీ పవర్ ప్లాంట్ యాజమాన్యం కొనుగోలు చేసింది. అయితే, అప్పటి నుంచి ఆ భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేయలేదని స్థానికులు ఆరోపించారు. ఇదే భూముల్లో అటవీ శాఖ భూములు కూడా ఉన్నాయన్న వివాదంతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సైతం పర్యటించారు. ఈ వ్యవహారంపై మరింత లోతుగా దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశించారు.మిగతాది 2లో...

# తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ

**ముందుకొచ్చిన టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ సంస్థ**
**రూ.15,000 కోట్లతో టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ ఎంవోయూ**
**సిఎం రేవంత్, శ్రీధర్‌బాబుల సమక్షంలో ఒప్పందం**



హైదరాబాద్, జనవరి 23( రిపబ్లిక్ న్యూస్) తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ కొనసాగుతోంది. హైదరాబాద్‌లో అత్యాధునిక డేటా సెంటర్‌ను అమెరికాకు చెందిన టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ సంస్థ ఏర్పాటు చేయనుంది. రూ.15,000 కోట్లతో టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ ఎంవోయూ కుదర్చుకుంది. 300 మెగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ ఏర్పాటు కానుంది. దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో రాష్ట్ర ప్రభుత్వంతో టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ సంస్థ అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ ప్రెసిడెంట్ సచిత్ అహుజాతో సీఎం రేవంత్ రెడ్డి , ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఉన్నతాధికారులు ఈ ఒప్పందం చేసుకున్నారు. టిల్‌మాన్ గ్లోబల్ హోల్డింగ్స్‌తో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యం హైదరాబాద్ స్థాయిని మరింత పెంచుతుందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావటం పట్ల టిల్‌మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ అధ్యక్షుడు సచిత్ అహుజా సంతోషం వ్యక్తం చేశారు.

మిగతా 2లో

## విశాఖ సెంటిమెంటును కాపాడేందుకే ప్యాకేజీ

### ఆర్థిక ప్యాకేజీతో తప్పిని ప్రైవేటీకరణ ముప్ప

### కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ వివరణ



2లో

# కాగ్నిజెంట్ నుంచి త్వరలో శుభవార్త

### సీఈవో రవికుమార్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ

cognizant




అమరావతి జనవరి 23( రిపబ్లిక్ న్యూస్) కాగ్నిజెంట్ నుంచి త్వరలోనే ఏపీకి గుడ్‌న్యూస్ రాబోతోందని లోకేశ్ తెలిపారు. దావోస్ పర్యటనలో భాగంగా కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. విశాఖ, విజయవాడ, తిరుపతిలో 2.2 మిలియన్ చదరపు అడుగుల కోవర్కింగ్ స్పేస్ అందుబాటులో ఉందని తెలిపారు. కాగ్నిజెంట్ గ్రోత్ స్టాటజ్రీ, ప్రాంతీయ విస్తరణ ప్రణాళికల్లో భాగంగా విశాఖపట్నం వంటి టైర్-2 నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభించాలని కోరారు. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి వాటిలో హైస్కిల్డ్ వర్క్ ఫోర్స్‌ను తయారుచేయడానికి ఏపీ ప్రభుత్వంతో భాగస్వామ్యం వహించాలని లోకేశ్ విజ్ఞప్తిచేశారు. కాగ్నిజెంట్ టెక్నాలజీస్‌లో పనిచేస్తోన్న 80వేలమంది ఉద్యోగులను టైర్ -1 నుంచి టైర్ -2 నగరాలకు మార్చేందకు ప్రణాళికలు ప్రకటించామని కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్ తెలిపారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.



## సింగపూర్ కాన్సుల్ జనరల్ తో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమావేశం

**పవన్ క్యాంపు కార్యాలయానికి వచ్చిన సింగపూర్ దౌత్యాధికారులు**
**పవన్ తో మర్యాదపూర్వక భేటీ**
**ఏపీ-సింగపూర్ సంబంధాల బలోపేతంగా దిశగా సమావేశం**

2లో

# విశాఖ సెంటిమెంటును కాపాడేందుకే ప్యాకేజీ

## ఆర్థిక ప్యాకేజీతో తప్పిని ప్రైవేటీకరణ ముప్ప  కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ వివరణ



భీమవరం, జనవరి 23( రిపబ్లిక్ న్యూస్) విశాఖ సెటిమెంటును కాపాడుతూ...నష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం భారీ ప్యాకేజీ ఇచ్చిందని కేంద్ర ఉక్కు, పరిశ్రమల శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలిపారు. రూ.11,440 కోట్ల ఆర్థిక ప్యాకేజీ ప్రకటిస్తే అందులో రూ.10,300 కోట్లు క్యాపిటల్ షేర్స్ కింద, రూ.1,140 కోట్లు వర్కింగ్ క్యాపిటల్‌గా కేటాయించామన్నారు. ప్రైవేటీకరణ నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్‌ను మినహాయించి, ఆంధ్రుల సెంటిమెంట్ కాపాడేందుకు కేంద్రం ఈ ప్యాకేజీ ప్రకటించిందని చెప్పారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో శ్రీనివాసవర్మ మాట్లాడారు. 'ఏపీ చరిత్రలో పరిశ్రమను కాపాడేందుకు ఇచ్చిన అతిపెద్ద ప్యాకేజ్ ఇది. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి సాధించే అవకాశం కలిగినందుకు ఆంధ్రుడిగా గర్విస్తున్నా. దేశంలో స్టీల్ ఉత్పత్తి పెంచాలనేదే ప్రధాని మోదీ లక్ష్యం. ప్రస్తుతం నవంబర్, డిసెంబర్ జీతాలే రూ.230 కోట్ల వరకు పెండింగ్‌లో ఉన్నాయి. అతి త్వరలో స్టీల్ ఎ÷-లాంట్ ఉద్యోగుల వేతన బకాయిలు చెల్లిస్తాం. ప్రైవేటీకరణ ప్రకటించాక కూడా వెనక్కు తగ్గి, భారీగా ప్యాకేజీ ప్రకటిస్తే ఇంకా కొందరు దుర్మార్గపు ఆరోపణలు చేస్తున్నారు. భవిష్యత్తులో విశాఖ స్టీల్‌ఎ÷-లాంట్‌కు మరో భారీ ప్యాకేజీ కూడా ఇస్తామని కేంద్ర ఉక్కు మంత్రి కుమారస్వామి ప్రకటించారు. వైజాగ్ స్టీల్ ఎ÷-లాంట్ ప్రైవేటీకరణ కాదు. సెయిల్‌లో స్టీల్ ప్లాంట్ విలీనం చేయడం జరగదు. నష్టాల నుంచి బయటకు తీసుకొచ్చాక అప్పగించమని సెయిల్ చెప్పింది. ఈ నెలాఖరులోగా ముడిసరకు తీసుకొచ్చి, ఉత్పత్తి ప్రారంభిస్తాం. ఆగస్ట్ నెలాఖరుకి పూర్తి సామర్థ్యం పెంచి స్టీల్ ఎ÷-లాంట్‌ను నష్టాల బాటలోంచి లాభాల్లోకి తీసుకొస్తాం. సొంత గనులు లేకపోయినా వైజాగ్ స్టీల్ లాభాల్లో నడిచిన రోజులు ఉన్నాయి. దేశంలోని జిందాల్, జేఎస్‌డబ్ల్యూ వంటి ఎ÷-లాంట్‌లకూ సొంత గనులు లేవు.. అయినా లాభాల్లో ఉన్నాయి. సొంత గనులు ఉంటే నష్టాలు రావనేది వాస్తవం కాదని శ్రీనివాసవర్మ అన్నారు.

# 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి

### అందుకు అనుగుణంగా శరవేగంగా పనులు
### సిఎం చంద్రబాబు లక్ష్యం కూడా అదే
### డయాఫామ్ పనులు పరిశీలించిన మంత్రి నిమ్మల



పోలవరం, జనవరి 23( రిపబ్లిక్ న్యూస్) 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలనే లక్ష్యంతో పనులు చేస్తున్నామని, సీఎం చంద్రబాబు కూడా అదే లక్ష్యంతో ఉన్నారని ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పోలవరం ప్రాజెక్టులో ప్రధానమైన డయాఫ్రమ్ వాల్ పనులను ఆయన పరిశీలించారు. యంత్రాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. బెంటో నైట్ మిశ్రమం ఎ÷-లాంటుతో పాటు సమీపంలోని ప్రయోగశాలను సందర్శించి ప్యానెల్ తవ్వకాల్లో వస్తున్న మెటీరియల్‌ను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇటీవల నిర్వాసితుల ఖాతాలకు రూ.వెయ్యి కోట్లు జమచేశామన్నారు. ఫిబ్రవరి 1 నుంచి 2వ కట్టరు పని ప్రారంభిస్తుందని.. మూడో కట్టరు ఏప్రిల్ నాటికి అందుబాటులోకి వస్తుందని చెప్పారు. మూడు కట్టర్ల ద్వారా త్వరితగతిన డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తామని, నిర్వాసితులకు కూడా పూర్తి న్యాయం చేస్తామని రామానాయుడు అన్నారు. నూతన డయాఫ్రం వాల్ నిర్మాణ పనులను మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న తీరును అధికారులు మంత్రికి వివరించారు. జగన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంలో విధ్వంసం జరిగిందని ఆయన ఆరోపించారు. సీఎం చంద్రబాబు షెడ్యూల్ ప్రకటించినట్లుగానే జనవరిలోనే డయా ఫ్రం వాల్ పనులు మొదలుపెట్టాం.. డయా ఫ్రం వాల్ నిర్మాణ పనులు సగం పూర్తవ్వగానే, ఈసీఆర్‌ఎఫ్ డ్యాం పనులు కూడా మొదలుపెడతాం అని ఆయన అన్నారు. గతంలో 18 నెలలు కష్టపడి చంద్రబాబు డయా ఫ్రం వాల్ నిర్మిస్తే, జగన్ విధ్వంసం చేశాడు. జగన్ తుగ్లక్ పాలన ఫలితంగా పోలవరం ప్రాజెక్ట్ మరో 20 ఏళ్ళ వెనక్కి వెళ్ళిపోయిందని ఆయన విమర్శించారు. పాత డయా ఫ్రంవాల్ బదులు కొత్త డయా ఫ్రం వాల్ నిర్మాణం వల్ల మరో వెయ్యి కోట్లు అదనపు భారం పడింది. ఏడేళ్ళ క్రితం పోలవరం నిర్వాసితులకు రూ. 800 కోట్లు పరిహారం అందించిన చంద్రబాబే మరలా ఇప్పుడు మరో రూ. 1000 కోట్లు పరిహారం అందించారని వెల్లడించారు. 2019 ఎన్నికల ముందు పోలవరం నిర్వాసితులకు అదనంగా రూ. 10 లక్షల రూపాయల పరిహారం అందిస్తానని చెప్పి? గెలిచాక జగన్ నిర్వాసితులను మోసం చేశాడు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కేంద్రాన్ని ఒప్పించి రూ. 12159 కోట్లు తీసుకొచ్చాం అని మంత్రి అన్నారు. నిర్వాసితులకు న్యాయం జరిగేలా, ప్రాజెక్టు నిర్మాణంతో పాటే, సమాంతరంగా పునరావాస కాలనీలు సైతం నిర్మిస్తాం. పోలవరం ప్రాజెక్టు పనులను షెడ్యూల్ ప్రకారం పూర్తి చేసి, గోదావరి జలాలను ఇటు ఉత్తరాంధ్ర, అంటు రాయలసీమకు తీసుకెళ్తాం. 2027 నాటికి పోలవరం పూర్తి చేయడంతో పాటు నిర్వాసితులకు పూర్తి న్యాయం చేస్తాం అని స్పష్టం చేశారు నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

# దావోస్ ఖర్చెంత?... పెట్టుబడులు ఎన్ని?: అంబటి రాంబాబు



అమరావతి జనవరి 23( రిపబ్లిక్ న్యూస్) %ఏపీలోని కూటమి సర్కార్ కు దావోస్ పర్యటనపై వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పలు ప్రశ్నలు సంధించారు. దావోస్ నుంచి ప్రభుత్వం ఎన్ని పెట్టుబడులు తెచ్చిందని, అక్కడికి వెళ్లి రావడానికి ఎంత ఖర్చు చేసిందని ఆయన ప్రశ్నించారు.

"దావోస్ వెళ్ళిరావడానికి ప్రభుత్వం ఎంత ఖర్చు చేసింది? దావోస్ నుంచి పెట్టుబడులు ఏమేరకు తెచ్చారు? తెలియపరిస్తే వినాలని ఉంది!" అంటూ అంబటి ట్వీట్ చేశారు. కాగా, సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు మంత్రి నారా లోకేశ్ దావోస్ లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో సదస్సులో పాల్గొన్న విషయం తెలిసిందే.

నాలుగు రోజుల పాటు అక్కడ వరుస సమావేశాలతో బిజీగా గడిపిన చంద్రబాబు ఇవాళ తిరుగు పయనం కాగా, మంత్రి లోకేశ్ ఇంకా అక్కడే ఉన్నారు.

# దావోస్ లో ఏపీ బ్రాండ్

(మొదటి పేజీ తరువాయి)

మేమంతా వేర్వేరు రాజకీయ పార్టీలకు చెందిన వారిమైనప్పటికీ భారత్ కోసమే పని చేస్తున్నామన్నారు. తాము దావోస్ నుంచి టెక్నాలజీని తీసుకెళ్లడానికి రాలేదని, ప్రపంచానికే మా దేశం టెక్నాలజీని అందజేస్తోందని, అది మా భారతీయుల సత్తా అని ప్రశంసించారు. ఇప్పుడు ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తోందని, గ్రీన్ హైడ్రోజన్, పునరుత్పాదక ఇంధన రంగంలో భారత్ విశేష కృషి చేస్తోందని బాబు స్పష్టం చేశారు. దాదాపు అన్ని టెక్ కంపెనీల సిఇఒలు భారత సంతతికి చెందినవారే ఉన్నారని, సాంకేతికతను ముందుగా అందిపుచ్చుకున్న దేశంగా భారత్ ప్రయోజనాలు పొందుతోందన్నారు. వ్యాపార దక్షత, నైపుణ్యాలు ఉన్న యువత, జనాభా ఎక్కువగా ఉండటం భారత్ కు వరాలని సంతోషం వ్యక్తం చేశారు. ప్రపంచం మొత్తానికి ఇండియా సేవలందిస్తోందని, ప్రపంచంలో అన్ని ప్రాంతాల ప్రజలకు అత్యంత ఆమోదయోగ్యులు భారతీయులే ఉన్నారని చంద్రబాబు తెలియజేశారు.

# తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో ఉన్న మౌలిక సదుపాయాలు, దార్శనిక నాయకత్వం తమను ఆకట్టుకుందని సచిత్ అన్నారు. అలాగే.. హైదరాబాద్‌లో 5000 కోట్ల పెట్టుబడులకు అమెరికా సంస్థ ఉర్సా క్లస్టర్స్ ముందుకొచ్చింది. ఉర్సా క్లస్టర్స్ రాష్ట్రంలో అత్యాధునిక అర్టిఫిషియల్ డేటా సెంటర్ హబ్‌ను ఉర్సా క్లస్టర్ స్థాపించనుంది. ఒప్పందంపై ఉర్సా క్లస్టర్ సీవోవో సతీష్ అబ్బూరి, సీఆర్వో ఎరిక్ వార్నర్ సంతకం చేశారు. అలాగే హైదరాబాద్‌లో మరో డేటా సెంటర్ కూడా ఏర్పాటు కానుంది. బ్లాక్ స్టోన్ సంస్థ రూ.4,500 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదర్చుకుంది. హైదరాబాద్‌లో 150 మెగావాట్ల డేటా సెంటర్‌ను బ్లాక్ స్టోన్ ఏర్పాటు చేయనుంది. ఏఐ ఆధారిత సేవలను డాటా సెంటర్ అందించనుంది. కాగా.. ముఖ్యమంత్రి దావోస్ పర్యటన విజయవంతంగా కొనసాగింది. అనేక ప్రముఖ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకువచ్చాయి. దాదాపు 10 ప్రముఖ కంపెనీలతో తెలంగాణ ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. రూ.1.32 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదరగా.. 46 వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి. ఇక నేటితో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ముగియనుండటంతో హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు. దీంతో ఆయన శుక్రవారం హైదరాబాద్‌కు చేరుకోనున్నారు.

## సరస్వతీ పవర్ ప్లాంట్‌కు కేటాయించిన అసైన్డ్ భూముల రద్దు

(మొదటి పేజీ తరువాయి)

డిప్యూటీ సీఎం పవన్ ఆదేశాలతో కదిలిన అధికార యంత్రాంగం సదరు భూముల్లో పూర్తి స్థాయి సర్వే చేపట్టింది. గత నవంబరులో అసైన్డ్ ల్యాండ్స్‌కు సంబంధించిన వ్యవహారంపై రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సర్వే నిర్వహించారు. ఇందులో భాగంగానే వేమవరం, పిన్నెల్లి గ్రామాల్లో 24.84 ఎకరాల అసైన్డ్ ల్యాండ్ ఉన్నట్లు గుర్తించారు. ఈ భూములు రద్దు కోరుతూ నివేదిక ఇవ్వడంతో సరస్వతి పవర్ ప్లాంట్స్ భూమిలోని అసైన్డ్ ల్యాండ్స్ రిజిస్ట్రేషన్ రద్దు చేశారు.

# సింగపూర్ కాన్సుల్ జనరల్ తో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమావేశం





అమరావతి జనవరి 23( రిపబ్లిక్ న్యూస్) ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇవాళ సింగపూర్ దౌత్యాధికారులతో సమావేశమయ్యారు. సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్, సింగపూర్ కాన్సుల్ వైష్ణవి వాసుదేవన్ ఇవాళ ఉదయం క్యాంపు కార్యాలయానికి వచ్చారు. పవన్ తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఇరుదేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు, ప్రజల సహకార, సంయుక్త అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. ఈ భేటీపై సింగపూర్ దౌత్య కార్యాలయం కూడా ఓ ప్రకటన విడుదల చేసింది. విజయవాడలో ఘనమైన ఆతిథ్యం ఇచ్చినందుకు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని పేర్కొంది. సింగపూర్-ఆంధ్రప్రదేశ్ మధ్య సుదీర్ఘ మైత్రి ఉందని వెల్లడించింది. ఏపీ-సింగపూర్ సంబంధాల బలోపేతం దిశగా ఈ సమావేశం జరగడం అభినందనీయమని సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్ పేర్కొన్నారు.

# బడ్జెట్ ప్రజలఆకాంక్షలు అందుకునేనా ?



అమరావతి జనవరి 23( రిపబ్లిక్ న్యూస్) మరికొన్ని రోజుల్లో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. ఫిబ్రవరి1న బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారమన్ మరోమారు సిద్దంగా ఉన్నారు. ఎప్పటిలాగే ఈ సారి బడ్జెట్ సమావేశాలు ఉంటాయా లేక మరేమైనా అద్భుతాలు ఉంటాయా అన్నది ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఎందుకంటే ఇన్‌కమ్ ట్యాక్స్, జిఎస్టీ, నిరుద్యోగం, రూపాయి పతనం, ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల వంటివి దేశాన్ని పట్టిపీడిస్తున్నాయి. ఈ క్రమలంఓ అధికార, విపక్షాలు బాధ్యతగా ముందుకు సాగాల్సిన సమయమిది. పార్లమెంట్ అనగానే విమర్శలు, ప్రతి విమర్శలతో కాలయాపన చేయడం, వాకౌట్లు చేయడం, ఆందోళనలకు దిగడం సరికాదు. మారుతున్న కాలానుగుణంగా ప్రజల అవసరాల మేరకు ప్రతిపక్షాలు ఆయా అంశాలపై చర్చలు జరిగి ప్రభుత్వం నుంచి సమాధానం రాబట్టే ప్రయత్నాలు చేయాలి. పార్లమెంటులో ఒకకో సమస్యపై చర్చకు ఒక్కో విధానం ఉంది. అంతేతప్ప తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్న చందంగా విపక్షం వ్యయహరించరాదు. ఇక అధికార పక్షం కూడా తామంతా గత పదేళ్లుగా బ్రహ్మాండంగా పనిచేశామని, భారత్‌ను ఉద్ధరించామన్న ధోరణి నుంచి బయటపడాలి. ప్రజలు ఏం కోనుకుంటున్నారో గుర్తించాలి. అంతర్గత చర్చలకు అవకాశం ఇవ్వాలి. వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతున్నా..ప్రజల్లో మాత్రం వికసిత జీవితాలు కనిపించడం లేదు. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం బలంగా ఉంది. పేదల అభివృద్ధి అటేనే దేశ అభివృద్ధి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే పేదలు బాగుపడాలి. కానీ పేదలు మరింత పేదలుగా మారుతున్నారు. మధ్యతరగతి ప్రజలు పేదరికంలోకి నెట్టివేయబడుతున్నారు. ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో చర్చించాలి. ధరల పెరుగుదలను చూస్తుంటే ప్రభుత్వాలు ఎంత అధ్వాన్నంగా పాలన చేస్తున్నాయో గమనించాలి. నిత్యాసవర ధరలు, ఔషధాల ధరలు అడ్డదిడ్డంగా పెరుగుతున్నాయి. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పడం కన్నా, గ్రామాలకు వెళ్లి నిరూపించాలి. ఎంపిలు డూడూ బసవన్నల్లాగా తలూపకుండా సమస్యల పై చర్చించాలి. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, సకాలంలో రుణాలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా బడ్జెట్‌లో అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరని గుర్తించాలి. అందుకే బడ్జెట్‌లో విస్తృత చర్చ జరగాలి. అలాగే సామాన్యులు బతకడమెలా అన్నది పాలకులు ఆలోచించినప్పుడే దేశ ఆర్థికవృద్ధి సాధ్యం కాగలదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగి నప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించ బోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొంటూ..రాజకీయ పబ్బం గడుపుతున్నారు. విజన్ డాక్యుమెంట్ల పేరుతో ఇంకెంతోకాలం వంచించలేదు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నామంటున్న వారు అందుకు తగ్గట్లుగా ప్రణాళికలు సిద్దంచేయాలి. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ మోతలను సంస్కరించాలను కోవడం లేదు. ఆదాయపన్నును పరిశీలించడం లేదు. ఇవన్నీ కూడా బడ్జెట్‌లో చర్చించాలి. కేవలం లెక్కలు చెప్పి బుకాయించడం కుదరదని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గుర్తించాలి. అధికారులు వేసే లెక్కలకు తలూపడం కాకుండా క్షేత్రస్థాయి సమస్యలను చర్చించినప్పుడే వికసిత భారత్ సాధ్యం కాగలదు. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 40 వేల కోట్ల నుంచి లక్షా 70వేల కోట్ల వరకు చూసి మురిసిపోతున్నారు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించినా, జిఎస్టీ లాంటి పన్నులు మోత మోగిస్తున్న తీరు ప్రజల దివాళాను సూచిస్తోంది. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో జీవిస్తున్నారు. మంచి రోజులు వస్తాయన్న నమ్మకంతో బతుకుతున్నారు. అలాంటి వారికి బడ్జెట్ స్వాంతన కావాలి. ప్రజల కొనుగోలు శక్తి పెరగాలి. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావాలి. బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. ఇవన్నీ కూడా బడ్జెట్ పద్దుల్లో చర్చించాల్సి ఉంది. బడ్జెట్ పద్దులు ప్రజలను ఆదుకునేలా ఉండాలి. అందమైన ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. అప్పుడే సామాన్యులకు అండగా ప్రభుత్వం ఉందన్న నమ్మకం కలుగుతుంది.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888



# మంత్రి నారా లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎం.పి బస్తిపాటి నాగరాజు



**కర్నూలు ప్రతినిధి జనవరి 23 (రిపబ్లిక్ న్యూస్)** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ కి కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. లోకేష్ తన మార్క్ రాజకీయాలతో రాష్ట్ర ప్రజలందరిలో చెరగని అభిమానాన్ని సంపాదించుకున్నారన్నారు. విద్య, ఐటి శాఖల మంత్రిగా ఎనలేని కృషి చేస్తున్నారని, రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంతో పాటు, ఐటీ రంగాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దే విధంగా శ్రమిస్తున్నారన్నారు.. ఇక పార్టీ జాతీయ కార్యదర్శి గా పార్టీ బలోపేతానికి రాష్ట్రంలో కోటి పైగా సభ్యత్వాలు చేయించి సరి కొత్త రికార్డు సృష్టించారన్న ఎం.నాగరాజు.. లోకేష్ భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు..

# ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు పరచాలి.: పీడీయస్ యూ




**కర్నూలు ప్రతినిధి జనవరి 23 (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో కూటమీ ప్రభుత్వం అధికారం రాకముందు ఎన్నికలో ఇచ్చినా హామీలను తుంగలోకి తొక్కుతుందిని ఆ హామీల అమలకై ఉద్యమించాలని పీడియస్ యూ జాతీయ నాయకులు ఆజాద్ పిలుపునిచ్చారు అనంతరం కర్నూలు నగరంలో పీడియస్ యూ జిల్లా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికీ విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలేదు, పెండింగ్ లో ఉన్న 3,580 కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయకుండా కేవలం ప్రకటనలకు మాత్రం పరిమితం అవుతుంది అన్నారుతల్లికి వందనం పథకాన్ని ఒక్కొక విద్యార్థికి 18 వేలు ఇస్తాము చెప్పి ఇప్పుడు గాలికి వదిలేశారు అన్నారు తక్షణమే తల్లికి వందనం అమలు చేయాలినీ అన్నారు అలాగే పేద విద్యార్థులకు ఉన్నత పీజీ విద్యను దూరం చేసే జీ.వో. నెంబర్ 77ను రద్దు చేస్తాం చెప్పి విద్యా శాఖ మంత్రి లోకేష్ హామీ ఇచ్చి ఇప్పుడు కూడా రద్దు చేయలేదు అన్నారు.జీ.వో నెంబర్ 117 రద్దుచేసి మూత పడిన 4,500 పాఠశాలలు పున:ప్రారంభించాలి.ప్రభుత్వ మెడికల్ కళాశాలలో జీవో నెంబర్ : 107 & 108 ను రద్దు చెయ్యాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలి అలాగే సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ మెస్ ఛార్జీలు విడుదల చేయాలి హాస్టల్లకు సొంత భవనాలు నిర్మించాలి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పిడియస్ యూ రాష్ట్ర నాయకులు రాజేష్ ,జిల్లా నాయకులు నరేంద్ర గౌడ్ ,చిన్న,స్వామి, ఆకాశ్, అజయ్, జీవరత్నం,మంజునాథ్, టియుసీఐ నాయకులు తిరుపల్,రైతు కూలీ సంఘం నాయకులు అర్లప్ప,తదితరులు పాల్గొన్నారు

# 26న మాంసపు విక్రయాలు నిషేధం

## నగరపాలక ఆరోగ్యధికారి కె.విశ్వేశ్వర్ రెడ్డి వెల్లడి



**కర్నూలు ప్రతినిధి జనవరి 23(రిపబ్లిక్ న్యూస్):** నగరంలో ఈ నెల 26న గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని, మాంసపు విక్రయాలు చేయరాదని నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కబేళాలు, మాంసపు అమ్మకపు దుకాణాలు ఆదివారం రోజున మూసివేయాలని, హెూటళ్ళు, రెస్టారెంట్లలలో సైతం మాంసపు పదార్థాలు విక్రయించకూడదని పేర్కొన్నారు. అందుకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే, వారి వ్యాపార ట్రేడ్ లైసెన్స్ రద్దు, భారీ జరిమానాతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కావున వ్యాపారాలు సహకరించాలని ప్రజారోగ్య అధికారి తెలిపారు.

# రాయలసీమ యూనివర్సిటీ విద్యార్థినీలను వేధిస్తున్న ప్రొఫెసర్ పై చర్యలు తీసుకోవాలి -ఎస్ఎఫ్ఐ




**కర్నూలు ప్రతినిధి జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్)** రాయలసీమ విశ్వవిద్యాలయంలో విద్యార్థిని వేధిస్తున్న ప్రొఫెసర్లపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహించడం సరైనది కాదనీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప అబ్దుల్లా అన్నారు. విశ్వవిద్యాలయంలో మేధావులుగా తయారు చేయాల్సినటువంటి ప్రొఫెసర్ లే అమ్మాయిల పట్ల క్రూర మృగాలుగా ప్రవర్తిస్తూ వృత్తికే మాయని మచ్చ తెస్తున్నారు గత కొద్ది నెలల నుండి తెలుగు విభాగానికి చెందినటు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఓబులేష్ రాత్రి 10 గంటల సమయంలో మద్యం సేవించి తెలుగు విభాగానికి సంబంధించిన అమ్మాయిలకు గుర్తు తెలియని నెంబర్ నుండి ఒకరి తరువాత మరొకరికి ఫోన్ చేస్తూ వారితో అసభ్యంగా మాట్లాడుతూ వారిని వేధిస్తున్నారని . ఈ సంఘటనపై ఉపకులాపతి ఎన్ టి కె నాయక్ కి జనవరి 10వ తేదీన ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఆయనపై చర్యలు తీసుకోలేకపోవడం పట్ల అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. ఫిర్యాదు చేసిన విద్యార్థినిలు గిరిజన వర్గానికి చెందినవారు కావడం వల్ల కొద్ది రోజులు విచారణ పేరుతో ఆలస్యం విద్యార్థులను మభ్యపెట్టే ప్రయత్నం చేయడం సరైనది కాదన్నారు. గతంలో కూడా కెమిస్ట్రీ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఇలానే విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే తక్షణమే సస్పెండ్ చేసిన అధికారులు ఇప్పుడు ఎందుకు అలసత్వం వహిస్తున్నారని వారు ప్రశ్నించారు ఇప్పటికైనా ఓబులేసును విధుల నుండి బహిష్కరించాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించి, ఈ విషయాన్ని గవర్నర్ దృష్టికి కూడా తీసుకుని వెళ్తామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి సాయి పి ఎస్ ఎన్ జిల్లా కన్వీనర్ అమర్ జిల్లా నాయకులు అంజి పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్..




**కర్నూలు ప్రతినిధి జనవరి 23 (రిపబ్లిక్ న్యూస్):** ప్రతి విద్యార్థి స్వచ్ఛత వైపు ఒక అడుగు ముందుకు వేయాలని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె చిట్టి నరసమ్మ పిలుపు నిచ్చారు అన్నారు... గురువారం కర్నూలు మెడికల్ కళాశాలలోని విద్యార్థులు సిబ్బంది కలిసి కాలేజీ ఆవరణంలో మరియు ప్లే గ్రౌండ్లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత, పని ప్రదేశంలో, చదువుకునే ప్రదేశంలో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం అలవాటు చేసుకోవాలని కోరారు. జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉన్నప్పుడే వ్యక్తుల ఆరోగ్యం కూడా బాగుంటుందని తద్వారా సమాజము కూడా ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. ఈ స్వచ్ఛతా దివస్ యందు కళాశాల విద్యార్థులు అధ్యాపకలు, సిబ్బంది యన్ యస్.యస్ , యన్.సి.సి సభ్యులు పాల్గొని పరిసరాలను శుభ్రం చేయడం జరిగిందని తెలిపారు.

# 13 వ రోజు పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహధారుడ్య పరీక్షలు.

## కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 280 మంది అభ్యర్డులు ఎంపిక.





**కర్నూలు ప్రతినిధి జనవరి 23 (రిపబ్లిక్ న్యూస్)** పోలీసు నియామక పక్రియలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా కు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు %ూూూ% రెండవ బెటాలియన్ లో 13 వ రోజు దేహదారుడ్య పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.

ఈ దేహదారుడ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపియస్ దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ రోజు 600 మంది అభ్యర్థులను పిలిచారు. 411 మంది అభ్యర్థులు బయోమెట్రిక్ కు హాజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఎత్తు, ఛాతీ వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు.అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. 1600 మీటర్ల పరుగు పరీక్షలో 298 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.100 మీటర్ల పరుగు పరీక్షలో 174 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.లాంగ్ జంప్ లో 275 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 13 వ రోజు 280 మంది అభ్యర్డులు అర్హత సాధించారు.

ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ గారితో పాటు హెూంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డిస్పీలు, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, డిపిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 27 న ఆంధ్రభోజుడు మహా చక్రవర్తి శ్రీ కృష్ణదేవరాయల జయంతి

## ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించండి

## జిల్లా బలిజ సంఘం అధ్యక్షులు కోనేటి చంద్రబాబు పిలుపు



**కర్నూలు ప్రతినిధి జనవరి 23 (రిపబ్లిక్ న్యూస్)** జనవరి 27న త్రిసముద్రాదీశ్వర ఆంధ్రభోజ మహా చక్రవర్తి శ్రీ కృష్ణదేవరాయల జయంతి వేడుకలు ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని జిల్లా బలిజ సంఘం అధ్యక్షులు కోనేటి చంద్రబాబు పిలుపు పిలుపునిచ్చారు. స్థానిక కర్నూలు నగరంలోని జిల్లా బలిజ సంఘం కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ శ్రీకృష్ణ దేవరాయల జయంతి విషయంలో సందిగ్ధం వీడిందని, ఇప్పటి వరకు ఫిబ్రవరి 16 అని కొంత మంది, కాదు జనవరి 17న జయంతి జరపాలని మరికొంతమంది వాదిస్తూ వస్తున్నారని, కృష్ణదేవరాయల కుమార్తె మోహనాంగి రాసిన మరీచి పరిణయం అనే కావ్యంలో రాయల వారి జన్మదినం గురించి ప్రస్తావించిందని తెలిపారు. వికృతి నామ సంవత్సరం, పుష్య మాసం, కృష్ణపక్షం, ద్వాదశి, శుక్రవారం రాయలవారు జన్మించారని మోహనాంగి పేర్కొన్నారని, మరీచి పరిణయంలోని ఈ పేజీలను సోదరుడు శ్రీ పోలిశెట్టి సత్తి రాయుడు సేకరించారని తెలిపారు. అఖిల భారత కాపు బలిజ చరిత్ర సంకలన సమితి కన్వీనర్ దూపం అభిమన్యుడు, కర్నూలు జిల్లా ప్రముఖ జ్యోతిష్యులు అమరం నరేష్ నిర్ధారణ మేరకు శ్రీ కృష్ణ దేవరాయల జయంతి జరుపుకునే వారందరూ జనవరి 27వ తేదీన మాత్రమే జరుపుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి కాన్ఫరెన్స్ హాల్ లో

# అన్ని విభాగాల హెచ్వోడీస్ లతో సమీక్ష సమావేశం





**కర్నూలు ప్రతినిధి జనవరి 23 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ విభాగాల %ూణం% తో ఎన్టీఆర్ వైద్య సేవ మరియు ఈ హాస్పటల్, పలు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.

**ఎన్టీఆర్ వైద్య సేవ:**

ఆసుపత్రిలోని ఎన్టీఆర్ వైద్య సేవ కు సంబంధించిన ప్రభుత్వం నుండి కొత్త టార్గెట్లను ఇవ్వడం జరిగింది ఆ టార్గెట్లు అనుసరించి ఇప్పుడు మరింతగా ఇంక్రీజ్ చేసి ఇంప్లిమెంటేషన్ చేయాలని సంబంధించిన హెచ్చోడిలకు ఆదేశించారు.

**ఈ హాస్పిటల్ :-**

ఆసుపత్రిలోని ఈ హాస్పిటల్ లో డిశ్చార్జ్ ఐపీ మాడ్యూల్ ను ఇంకా బాగా ఇంప్రూవ్మెంట్ చేయాలన్నారు.

**పలు విషయాలపై సమీక్ష ఏ-**

స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ ఆసుపత్రికి వీలైనంత త్వరగా సేవలు ప్రారంభించడానికి తీసుకోవాల్సిన చర్యలపై వివిధ విభాగాధిపతులతో సమీక్షించి వారికి అవసరమైన ఇటువంటి సేవలు మరియు తదితర అంశాలపై చర్చించినట్లు తెలిపారు.

ఆస్పత్రిలోని ఒపి 333 వెల్నెస్ క్లినిక్ ప్రారంభించడం జరిగింది ఇది సోమవారం మరియు బుధవారాలలో ఒపి ఉంటాది, దీనికి సంబంధిత ఆయా విభాగాల నుంచి అవసరమైన పేషెంట్లకు రెఫర్ చేసి వారికి కౌన్సిలింగ్ ఇచ్చేటట్లు చూడాలని హెచ్చోడిలకు ఆదేశించారు.

ఆసుపత్రిలో అన్ని ఒపి విభాగాలలో ఉదయం 9 నుండి సాయంత్రం నాలుగు వరకు వారి సంబంధిత సీనియర్ ఫ్యాకల్టీ వైద్యులు OP విభాగం అందుబాటు ఉండేలా చూసుకోవాలని హెచ్ఓడీలకు ఆదేశించినట్లు తెలిపారు.అన్ని విభాగాలకు సంబంధించిన ఎమర్జెన్సీ డ్రగ్స్ లోకల్ పర్చేస్ కింద కొనడానికి వారికి కావాల్సిన డ్రగ్స్ పై సమీక్షించినట్లు తెలిపారు.

న్యూ డయాగ్నస్టిక్ విభాగం 1Stఫ్లోర్ లో (ICHH) హిమోగ్లోబినోపతి రక్త పరీక్షల కేసుల నమోదు కొరకు నమూనాలను ప్రతి మంగళవారం మరియు శుక్రవారం ల్యాబ్ కు పంపించాలని హెచ్ ఓ డి లకు తెలిపారు.ఈ కార్యక్రమానికి ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంలు, డా.సీతారామయ్య, CSRMO, డా.వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, హెచ్వోడీస్, డా.శ్రీనివాసులు, డా.ఇక్బాల్ హుస్సేన్, డా.లక్ష్మీబాయి, డా.మాధవి శ్యామల, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివబాల నగాంజన్, ఆసుపత్రి ఏడి రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నట్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# ఉద్యోగాల కల్పనలో మోడీ ప్రభుత్వం వైఫల్యం

**- నిరుద్యోగం పెంచడంలో మోడీ రికార్డు సృష్టించారు - తిరుమలై రామన్ ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి**







కర్నూలు ప్రతినిధి జనవరి 23 (రిపబ్లిక్ న్యూస్) ఉద్యోగుల కల్పనలో వైఫల్యం చెందిన మోడీ ప్రభుత్వం భారతదేశని నిరుద్యోగ భారత్ గా మార్చడంలో మోడీ రికార్డు సృష్టించాలని ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి తిరుమలై రామన్ విమర్శించారు .గురువారం నాడు స్థానిక సి ఆర్ భవన్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2014 ఎన్నికలకు ముందు మోడీ అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన మోడీ ఇప్పటికీ అధికారం చేపట్టి 11 సంవత్సరాలు పూర్తయితున్న సందర్భంగా ఇప్పటివరకు కోటి ఉద్యోగాలు కూడా కల్పించకుండా భారతదేశ యువతను మోసం చేశాడని ఆయన మండిపడ్డారు ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా 40 లక్షల ఉద్యోగాలు ఖాళీ అవుతా ఉన్న వాటి వివరాలను తెలియజేయకుండా మోడీ ప్రభుత్వం యువతను మతం పేరుతో మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల పైన కేంద్ర ప్రభుత్వం శ్వేత ప్రభుత్వం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు దేశవ్యాప్తంగా భగత్ సింగ్ నేషనల్ గ్యారెంటీ ఎంప్లాయిమెంట్ యాక్ట్ (%దీచీజు+ూ%) అమలు కోసం దేశవ్యాప్తంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు మోడీ ప్రభుత్వం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లేనిపక్షంలో దేశవ్యాప్తంగా నిరుద్యోగ భృతిని 15 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు మోడీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా విద్యా వ్యవస్థను భ్రష్ట పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు వీ సి(వైస్ ఛాన్సర్ ) లను నియమించే అధికారం రాష్ట్ర ప్రభుత్వం చేతిలో ఉండేదని అయితే మోడీ ప్రభుత్వం ఆ హక్కును కాలరాస్తూ వీసీల నియామకాన్ని తమ చేతుల్లోకి తీసుకుంద ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .

### డబల్ ఇంజన్ సర్కార్ ఉద్యోగాలు కల్పనలో వైఫల్యం

కేంద్రంలో రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం అధికారంలో ఉంటే అభివృద్ధి ఉరక లెక్కిస్తామని పదే పదే చెప్పే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉన్నప్పటికీ ఉద్యోగల కల్పనలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు డీఎస్సీ నోటిఫికేషన్ కి మొదటి సంతకం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పటివరకు దాని గురించి మాట్లాడకపోవడం సిగ్గుచేటు అన్నారు దాంతోపాటు అమరావతిని ఫ్రీ జోన్ చేసి 26 జిల్లాల నిరుద్యోగ యువతకు రాష్ట్ర రాజధాని లో ఉద్యోగాలు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ ఆల్ ఇండియా మహాసభ కర్నూల్ లోఅఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ 17 వ జాతీయ మహాసభలు ఏప్రిల్ మొదటి వారంలో కర్నూల్ నగరంలో నిర్వహించడం జరుగుతుందని ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి తిరుమలై రామన్లి విలేకరుల సమావేశంలో తెలియజేశారు

ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యు కారుమంచి , నాగరాముడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాములు, శ్రీనివాసులు,లి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సోమన్న, షాపీర్ భాష, జిల్లా ఉపాధ్యక్షులు శరత్ కుమార్, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు నాగరాజు నగర నాయకులు చంటి, శీను, శివ, తదితరులు పాల్గొన్నారు

# పోక్సో కేసులో ముద్దాయికి 20 సంవత్సరాల జైల శిక్ష

**- కర్నూలు జిల్లా స్పెషల్ ఫోక్సో కోర్టు తీర్పు వెలువరింపు. - గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థ బలోపేతం .**

**కర్నూలు ప్రతినిధి జనవరి 23 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ పర్యవేక్షణలో కర్నూలు పోలీసులు ముద్దాయిలకు కఠిన శిక్షల కై గట్టి చర్యలు చేపట్టారు. కర్నూలు జిల్లా, గోనెగండ్ల మండలం , గంజ హల్లి గ్రామంకు చెందిన దర్గా షేక్షావలి ( 30 సం.రాలు) జెసిబి కి డ్రైవర్ గా పని చేస్తున్నాడు . కర్నూలు , మహావీర్ నగర్ లో ఓ మైనర్ బాలిక పట్ల అఘాయిత్యం కు పాల్పడ్డాడు. సదరు కర్నూలు , మహావీర్ నగర్ కు చెందిన మైనర్ బాలిక తల్లి జి. శాంత ఫిర్యాదు మేరకు 2021 ఆగష్టు 12 వ తేదీన కర్నూలు మహిళా పోలీసు స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 74 / 2021 u/s 376 (2) ఎ 376(3) 506 IPC and Sec 6 of పోక్సో యాక్ట్ 2012 నమోదు చేశారు.




అప్పటి మహిళా పియస్ డిఎస్పీ వెంకటరామయ్య గారు దర్యాప్తు చేపట్టి సమగ్ర నివేదికను కోర్టుకు సమర్పించారు. అన్ని కోణాల్లో విచారించిన కర్నూలు జిల్లా స్పెషల్ పోక్సో కోర్టు ( 7th Adj In charge Pocso) జడ్జి శ్రీ భూపాల్ రెడ్డి గారు నిందితుడుకి 20 సంవత్సరాల జైలు శిక్ష , రూ. 10 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

బాధితు రాలికి ప్రభుత్వం తరపున రూ. 2 లక్షల నష్ట పరిహారం వచ్చే విధంగా జడ్జి భూపాల్ రెడ్డి తీర్పు వెలువరించారు. ముద్దాయికి శిక్ష పడటంలో కృషి చేసిన స్పెషల్ పి.పిలు వెంకటేశ్వరెడ్డి , ప్రకాష్ రెడ్డి, దర్యాప్తు అధికారి మహిళా పియస్ డిఎస్పీ వెంకటరామయ్య , మహిళా పియస్ కోర్టు కానిస్టేబుల్స్ మధుశంకర్, గోపి లను కర్నూలు జిల్లా ఎస్పీ ఐపియస్ అభినందించారు.మహిళలు, చిన్న పిల్లల పట్ల లైంగిక వేధింపులు, అఘాయిత్యాలకు పాల్పడే వారికి కోర్టు తీర్పు ఒక గుణపాఠం కావాలని జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ పేర్కొన్నారు.

# నారా లోకేష్ అన్న రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల నాయకుల తరఫున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

**కర్నూలు ప్రతినిధి జనవరి 23 (రిపబ్లిక్ న్యూస్)** మానవ వనరుల అభివృద్ధి,ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ , కమ్యూనికేషన్స్, రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ అన్న మరొకసారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ధన్యవాదాలు సీమ కృష్ణ రాథోడ్ రాయలసీమ విద్యార్థి సమైక్య వ్యవస్థాపక అధ్యక్షుడు రాయలసీమ ఉద్యమ యువ నాయకులు పాల్గొన్నారు.




# డ్రైవింగ్ టెస్ట్, వాహనాల ఫిట్నెస్ టెస్టులను ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తున్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

**ఈ కేవైసీ మండల మ్యాపింగ్ పేరుతో ఆర్టీవో ఆఫీస్ లో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలి. : సిఐటియు డిమాండ్..**

కర్నూలు ప్రతినిధి జనవరి 23 (రిపబ్లిక్ న్యూస్) ప్రైవేట్ సంస్థలు ఏర్పాటు చేస్తున్న సెన్సార్ ఫిట్నెస్ ట్రాకులను వెంటనే నిలిపివేయాలని. వారాల తరబడి ఈకేవైసీ, మండల మ్యాపింగ్ లాంటి సేవల వేగవంతం చేయాలని, ఇతర జిల్లాల వాహనాల ఎఫ్సీలను కూడా వెంటనే చేయాలని డిమాండ్ చేస్తూ రానున్న రోజుల్లో జరిగే ఆందోళన కార్యక్రమాల్లో రవాణా కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పిఎస్ రాధాకృష్ణ ఎండి అంజిబాబులు పిలుపునిచ్చారు .ఈరోజు ఆలిండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ %ూ×=ఔఖీ%.జిల్లా సమావేశము ఆటో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బి రాధాకృష్ణ అధ్యక్షతన కార్మిక కర్షక భవన్ సిఐటియు కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు %ూ.ూ%. రాధాకృష్ణ ఎండి అంజిబాబులు హాజరై మాట్లాడుతూ రవాణా రంగంలో ప్రభుత్వం చేసిన అనేక మార్పులు వాహన చోదకులకు అనేక ఇబ్బందులుగా మారాయని ఈ కేవైసీ,మండల మ్యాపింగ్ వాహనాల ట్రాన్స్ఫేషన్ లాంటి సేవలు చాలా ఆలస్యంగా ఆర్టిఏ కార్యాలయాల్లో జరుగుతున్నాయని వీటి వల్ల



వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం ఓవైపు నేరుగా ఆర్టిఏ కార్యాలయాల కెళ్ళి వివిధ రకాల పనులు చేసుకోవాలని సదా మీ సేవలో అంటున్న రవాణా శాఖ పనులు లేటుగా అవడం వల్ల ఆ శాఖపై ప్రజలు నమ్మకం సన్నగిల్లుతుందని వారు అన్నారు. ఆర్టిఏ కార్యాలయాల్లోకి ప్రైవేట్ వ్యక్తులను అనుమతించకుండా ఉండాలని వారన్నారు ప్రభుత్వము ఆర్టిఏ జిల్లా అధికారులు తక్షణమే వేల ఎంత తొందరలో సమస్యను పరిష్కరించుకోవాలని లేదంటే సిఐటిగా ఉద్యమాలు చేపడతామని వారు తెలియజేశారు అనంతరం ఆల్ ఇండియాలో ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కే ప్రభాకర్, మోటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు రియాజ్ , ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు బి రాధాకృష్ణ కార్యదర్శలు.%జూ%. మహమూద్ , రవి.హుస్సేన్ వలి లు మాట్లాడుతూ వాహనాల ఎఫ్సీలను ప్రైవేటు సంస్థలకు అప్పగించాలన్న ప్రభుత్వ ఆలోచనలు తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అమలు అవుతున్న సెన్సార్ సిస్టం వల్ల అనేకమంది వాహన చోదకులు పరీక్షల్లో ఉత్తీర్ణులు కాక ఆర్థికంగా నష్టపోతున్నారని వారన్నారు ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోకపోతే పెద్ద ఎత్తున జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సమావేశంలో మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు గంగాధర్ ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు సిద్దయ్య, హెయిర్ బస్ డ్రైవర్స్ నాయకులు లక్ష్మన్న,రంగన్న ఆటో యూనియన్ ఓర్వకల్లు మండల కార్యదర్శి షాజహాన్ కర్నూలు మండల, నాయకులు వెంకట రాముడు కల్లూరు మండల అధ్యక్ష కార్యదర్శులు, మధు , శ్రీరాములు కోడుమూరు మండల నాయకులు ,రాజు. ఆటో యూనియన్ నగర నాయకులు కుమార్ ,నాగరాజు, రామ్ మద్దయ్య. తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# వెంకటగిరిలో మైనర్ బాలికలను లైంగికంగా వేధించిన ఉపాధ్యాయుని కఠినంగా శిక్షించాలి

**ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నగర కార్యదర్శి వి భారతిలి డిమాండ్**




**కర్నూలు ప్రతినిధి జనవరి 23 (రిపబ్లిక్ న్యూస్)** గురువారం నాడు స్థానిక సిఆర్ భవన్ నందు జరిగిన విలేకర్ల సమావేశంలో భారతి మాట్లాడుతూ కోడుమూరు మండలం వెంకటగిరి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న లక్ష్మన్న అనే ఉపాధ్యాయుడు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ సమాజం తలదించుకునే విధంగా తన వికృత చేష్టలతో మైనర్ బాలికలను లైంగికంగా వేధిస్తూ రాక్షస ఆనందం పొందుతున్న ఇలాంటి కీచక ఉపాధ్యాయులను కఠినంగా శిక్షించాలని, ఫోసో చట్టం కింద కేసు నమోదు చేసి బెయిల్ రాకుండా జైల్లో ఉంచడమే కాకుండా ఆ కీచక ఉపాధ్యాయుని సస్పెండ్ ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ చేపట్టి నిందితునికి కఠినంగా శిక్షించాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటన జరగకుండా ఉండా మానవ ప్రవర్తనలో మార్పులు వచ్చే విధంగా ప్రభుత్వాలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆమె డిమాండ్ చేశారు కీచక ఉపాధ్యాయుడు ద్వారా వేధింపులకు గురైన మైనర్ బాలికకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించి ఉన్నత చదువులకు సహకరించడంతోపాటు వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నగర ఆఫీస్ బేరర్స్ పావని, శైలజ, తదితరులు పాల్గొన్నారు

# సుభాష్ చంద్రబోస్ ఆశయాలను యువత ముందుకు తీసుకువెళ్లాలి

**రాయలసీమ శకుంతల.**





**కర్నూలు ప్రతినిధి జనవరి 23 (రిపబ్లిక్ న్యూస్)**యువత ప్రతి ఒక్కరూ సేవా త్యాగం సమర్పయామి అనే సిద్ధాంతాన్ని ఆలవరుచుకొని నేటి సమాజంలో వారి సేవలు అందించి దేశం గర్వించేలా పాటుపడాలని రాయలసీమ మహిళ సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి %జుశ% ఎస్సీ ఎస్టీ మౌంటరింగ్ కమిటీ మెంబరు రాయలసీమ శకుంతల యువతకు పిలుపునిచ్చారు ఈ మేరకు శనివారం కర్నూలు అర్బన్ పరిధిలోని అశోక్ నగర్ లో గలపట్టణ నిరాశ్రయుల వసతి గృహం లో నేతాజి సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకన జరిపారు. ఈ సందర్భంగా నేతాజి చిత్రపటానికి పూలమాలలు వేసిశారు . అనంతరం రాయలసీమ శకుంతల మాట్లాడుతూ సిద్ధాంతం కోసం ఒకరు తమ ప్రాణాలను కోల్పోవచ్చు. అయితే, ఆ సిద్ధాంతం, వారి మరణం తర్వాత వేలాది మందిలో స్ఫూర్తిని నింపుతుంది అన్నారునిరుపమానమైన నేతాజీ శౌర్యం, సంకల్పం, త్యాగనిరతి ఆదర్శనీయం. బ్రిటీష్ కబంధ హస్తాల నుంచి మాతృభూమిని విముక్తం చేసే దిశగా భారత స్వరాజ్య సంగ్రామంలో నేతాజీ పోషించిన పాత్రకు యావత్ భారత జాతి రుణపడిఉంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలో వసతి గృహ మేనేజర్ గోరంట్ల యామిని, కేర్ టే కర్ లతశ్రీ, వసతి గృహం లోని మహిళలు పాల్గొన్నారు.

# ఛత్తీస్ ఘడ్ లో సైన్యాన్ని ఉపసంహరించాలి

కర్నూలు ప్రతినిధి జనవరి 23 (రిపబ్లిక్ న్యూస్) ఒడిషా గరియాబంద్ లో మావోయిస్టుల ఎన్ కౌంటర్ లను నిరసిస్తూ ప్రజాస్వామ్య సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో కర్నూలులోని POW కార్యాలయం లో ప్రెస్ మీట్ జరిగింది. వేదిక కన్వీనర్ రామకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ విలేఖరుల సమావేశంలో వేదిక కార్యవర్గ సభ్యుల తో పాటు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ చేతులలో కీలుబొమ్మగా మారిపోయిందనీ, ఈ దేశ సంపదలను కార్పోరేట్ కంపెనీలకు అప్ప చెప్పడానికి, అటవీ ప్రాంతం నుండి ఆదివాసీలను ఏరి వేస్తున్నారని విమర్శించారు. భారత



సైన్యం సొంతప్రజల పైనే బాంబులతో, అత్యాధునిక ఆయుధాలతో యుద్ధం చేస్తూ వుందని, మావోయిస్టుల, ఆదివాసీల ఏరివేత కొరకు ' ఆపరేషన్ కగార్ ' పేరిట యుద్ధం చేయడం రాజ్యాంగ విరుద్ధమని, దుర్మార్గమని, తక్షణమే సైన్యాన్ని ఉపసంహరించాలనీ పిలుపునిచ్చారు. కార్పొరేట్ల దోపిడీ నుండి ప్రజల దృష్టిని మరలించడానికి, మతాన్ని వాడుకుంటున్నారని, దీనికి వ్యతిరేకంగా ప్రజలు, ప్రజాస్వామిక వాదులు పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈనాటి విలేఖరుల సమావేశంలో పౌరహక్కుల సంఘం నాయకులు అల్లాబకాష్, రైతు కూలీ సంఘం నాయకులు సుంకన్న, ప్రజా అభ్యుదయ సంస్థ నాయకులు శ్రీనివాస రావు, రాయలసీమ విద్యా వంతుల కో కన్వీనర్ విజయ భాస్కర రెడ్డి, జన విజ్ఞాన వేదిక బాధ్యులు శేఖర్, DTF రత్నం ఏసేపు, కుల నిర్మూలనా పోరాట సమితి నాయకులు సుబ్బారాయుడు రత్నం ఏసేపు, %ఙఖీ% తదితరులు పాల్గొన్నారు..

# తెలుగుదేశంపార్టీ జిల్లాధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి అధ్వర్యంలో యువనేత నారా లోకేష్ జన్మదిన వేడుకలు







**కర్నూలు ప్రతినిధి జనవరి 23 (రిపబ్లిక్ న్యూస్)** తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రదానకార్యదర్శి, రాష్ట్ర మానవవనరులు, ఐ. టి. ఎలెక్ట్రానిక్స్, విధ్యాశాఖమాత్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలను కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ఆధ్వర్యంలో ఘణంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమానికి పత్తికొండ శాసనసభ్యులు కె.యి. శ్యామ్కుమార్ కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మంత్రాలయం నుండి యన్. రాఘవేంద్రారెడ్డి, పార్టీ నాయకులు తుగ్గలి నాగేంద్ర, బత్తిన వెంకటరాముడు, నాగరాజుయాదవ్, కె.వి. సుబ్బారెడ్డి, ఇతర నాయకులతోపాటు అత్యధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. కార్యక్రమానికి ముందుగా తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలిగటించిన తర్వాత స్థానిక విశ్వేశరయ్య నర్కిల్ నందు బారీకేకు కట్చేసి, ఆతర్వాత ప్రజలకు స్వీట్స్ పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాత నందమూరి తారక రామారావు తండ్రి నారా చంద్రబాబునాయుడు ఆదర్శంగా తీసుకొని అడుగుజాడల్లో వేయనిస్తూ తెలుగుదేశంపార్టీకి దిక్సూచిగా మారిన నారా లోకేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు రానున్న రోజులలో మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలనీ, రాజకీయంగా తండ్రిని మించిన తనయుడు కావాలనీ, ఉన్నత శిఖరాలను అదిరోహించాలనీ మనస్ఫూర్తిగా భగవంతున్ని ప్రార్ధించారు. గడిచిన 5 సంవత్సరాల జగన్ రాక్షనపాలనను అడ్డుకొని తెలుగుదేశంపార్టీ నాయకులకు, కార్యకర్తలకు రక్షణకవచంగా మారీ నేనున్నానంటూ బరోసా కల్పిస్తూ పార్టీక్యాడర్ను కాపాడిన యువనాయకులు లోకేష్ గారనీ, జగన్ అరాచక పాలననుండి ప్రజలకు అండగా నిలువాలన్న ఉద్దేశంతో డిశంబర్ 27,2023న యువగళం పాదయాత్రను చేపట్టారనీ, వారు ప్రజలకు చేరువవుతున్నారన్న అక్కసుతో జగన్మోహన్రెడ్డి వారిని నిలువరించేందుకు బ్రిటీష్ కాలం నాటి జి.ఓ. నెం. 1ని తీసుకొని వచ్చారనీ, అయితే శ్రీ నారా లోకేష్ గారు అంబేద్కర్ రాజ్యాంగాన్ని వెంటబెట్టుకొని ముందుకు వెల్లి జగన్ తెచ్చిన చీకటి జి.ఒ.ను న్యాయంస్థానం ద్వారా రద్దు చేయించగలిగారనీ, కనీసం వారు మాట్లాడేందుకు మైకును కూడా ఉపయోగించుకోకుండా చేసిన జగన్ కు ధీటుగా సమాదానమిస్తూ ఎండనకా, వాననకా, ప్రజలకు చేరువయ్యారనీ, వారిచ్చిన బరోసాతోనే రాష్ట్ర ప్రజలు మే 13, 2024న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వై.సి.పి.ని చిత్తుగా ఓడించి తెలుగుదేశంపార్టీకి పట్టంకట్టారనీ, కర్నూలు జిల్లాలో ఎన్నడూ లేనివదంగా 12 యం.యల్.ఎ. సీట్లు, 2 యం.పి. స్థానాలను సాధించడంలో లోకేష్ గారి పాదయాత్ర ఎంతో ఉపకరించిందనీ గర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత తాను ప్రజలకిచ్చిన వాగ్దానం మేరకు హామీలను నెరవేర్చడంలో ముఖ్యమంత్రి ఒప్పించి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చేస్తున్నారనీ, మంత్రిగా అధికారికంగానే కాక తెలుగుదేశంపార్టీలో కార్యకర్తల కోసం అహర్నిషలు పాటుపడుతున్నారనీ, దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేనివధింగా తెలుగుదేశంపార్టీకి కార్యకర్తలను తయారు చేశారనీ, అదినేత గౌ,, శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి ఆదేశంతో తేది 20-102-204న చేపట్టిన పార్టీ సభ్యత్వం కార్యక్రమాన్ని గతంలో మున్నెన్నడూ లేనివిధంగా కోటికి పైగా పార్టీ సభ్యత్వం పూర్తిచేసి రికార్డు సృష్టించారనీ, పార్టీ నభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి రూ. 5 లక్షల మేరకు వారి కుటుంబాలకు అందించేందుకు ప్రమాదబీమా అందేలా నిర్ణయించారనీ, అలాగే వారి పిల్లల విద్యకోసం యన్.టి.ఆర్. ట్రస్టు ద్వారా చదువునందిస్తున్నారనీ, కార్యకర్తల సంక్షేమనిధిని ఏర్పాటు చేసి ఆపదలో ఉన్నా వారిని ఆదుకోవడం జరగుతుందనీ, దీనికి కారణం శ్రీ నారా లోకేష్ గారేనని తెలిపారు. అలాగే రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధిఅవకాశాలు కల్పించేందుకై రాష్ట్రాన్ని పరిశ్రమలను రప్పించడంలోను పట్టుదలతో సాధిస్తున్నారనీ, మంత్రి టి.జి. భరత్ గారు కర్నూలు జిల్లాకు పరిశ్రమలును తీసుకొని వచ్చేందుకు లోకేష్ గారు ఎంతో చొరవతీసుకొంటున్నారనీ అన్నారు. పత్తికొండ నియోజకవర్గం, వెల్దుర్తి మండలం, సూదపల్లె గ్రామమునకు చెందిన శ్రీమతి మర్రెడ్డి రమణమ్మ గారి ఆరోగ్య, నిమిత్తం శ్రీ నారా లోకేష్ గారు 4. లక్షల 52 వేల రూపాయల ఆర్థిక నసాయము చెక్కును అందజేసి యం.యల్.ఎ. కె.యిన శ్యామ్ గారు, జిల్లా పార్టీ అధ్యక్షులు తిక్కారెడ్డి ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు యన్. అబ్బాన్, బి.రామాంజనేయులు, పద్మలతారెడ్డి, స్వామిరెడ్డి, పార్టీ నాయకులు వెల్దూర్తి మండలం జె.వుల్లయ్య, దాపెట్టి శ్రీను, కె. నాగేంద్ర, యస్.నవీన్, కె.మహెష్గౌడ్, జె. తిరుపాల్బాబు, యస్.కె. బషీర్, నందిమధు, ఎల్లప్ప, అశోక్, నర్సింహులు, కె. చంద్రకాంత్, గున్నా మార్క్, పత్రం రామక్రిష్ణుడు, విజయలక్ష్మి, లక్ష్మీరెడ్డి, బాస్కరరెడ్డి, గణేష్, టి.వి.రవిశర్మ, పాలారాజ్, బాలవెంకటేశ్వరరెడ్డి, బెత క్రిష్ణ, మొదలగు వారితోపాటు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**కర్నూలు ప్రతినిధి జనవరి 23 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు కర్నూలు జిల్లాలో ఘనంగా జరుపుకున్నారు. ట్రైబల్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కర్నూలు లోని బిర్లాగడ్డ వద్ద విద్యార్థుల సమక్షంలో ట్రైబల్ స్టూడెంట్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు చంద్రప్ప, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు తుగ్గలి నాగేంద్ర, మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకట రాముడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అలాంటి రాక్షస పాలనను తరిమికొట్టేందుకు నారా లోకేష్ పాదయాత్ర చేపట్టి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రావడానికి ప్రధాన కారణం అయ్యారని చంద్రప్ప తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు సంతోషంగా ఉన్నారని ఇలాగే రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన కొనసాగించాలని ఆయన కోరారు. తుగ్గలి నాగేంద్ర. సీనియర్ తెదేపా నేత. చంద్రప్ప. ట్రైబల్ స్టూడెంట్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు. తదితరులు పాల్గొన్నారు.

## విలేఖరి హనుమంతు మరణం పత్రికా రంగానికి తీరని లోటు

### -డిసిసి అధ్యక్షులు పి మురళీకృష్ణ



విలేఖరి హనుమంతు

**కర్నూలు ప్రతినిధి జనవరి 23 (రిపబ్లిక్ న్యూస్)**
విశాలాంధ్ర దినపత్రిక విలేఖరి మంచి మిత్రుడు హనుమంతు గారి ఆకస్మిక మరణం పత్రికా రంగానికి తీరని లోటని ఆయన మృతికి తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియ జేస్తున్నామని ఒక సీనియర్ విలేకరిని కోల్పోవడం బాధగా ఉందని ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మాజీ సభ్యులు, పి మురలీకృష్ణ గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి విడుదల చేసిన ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు.

## 24 న సిల్వర్ జూబ్లీ కళాశాల యందు న్యూ మో డ్యూలు లీగల్ సర్వీసెస్ క్యాంప్




కర్నూలు ప్రతినిధి
జనవరి 23 (రిపబ్లిక్ న్యూస్)
నేషనల్ లీగల్ సర్వీసెస్ ఆదేశాల మేరకు స్టేట్ లీగల్ సర్వీసెస్ ఆదేశాల మేరకు 24 వ తేదీన స్థానిక సిల్వర్ జూబ్లి కళాశాల యందు నిర్వహించే నల్సా న్యూ మోడ్యూల్ లీగల్ సర్వీసెస్ క్యాంపు నందు భవన నిర్మాణ కార్మికుల కు గవర్నమెంట్ గుర్తింపు కార్డు మరియు అసంగటిత కార్మికుల కు ఈ శ్రామ్ కార్డు లు లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా ఇప్పించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని కార్మికులు వినియోగించు కోవాలని కర్నూల్ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి /జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి.కబ ర్థి, జిల్లా న్యాయ సేవాది కార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి కోరారు.

## కేజీ రోడ్డుపై ఇరువైపులా ఉన్న వ్యాపార సముదాయము, తోపుడు బండ్లు, బంకులు తొలగించాలని నోటీసులు జారీచేసిన పంచాయతీ కార్యదర్శి పి.నాగశేషులు.



**పాములపాడు జనవరి 23 (రిపబ్లిక్ న్యూస్):-**
పాములపాడు ఎంపీడీవో- ఎన్.చంద్రశేఖర్ ఆదేశాల పాములపాడు గ్రామపంచాయతీ పరిధిలోని, (కే.జీ.రోడ్డు) కర్నూలు- గుంటూరు కు ఇరువైపులా ఉన్న వ్యాపార సముదాయం వారికి, తోపుడుబండ్లవాళ్లకు, బంకులు కలిసి వాళ్లకు గ్రామపంచాయతీ కార్యదర్శి పి.నాగశేషులు వెంటనే తొలగించాలని నోటీసులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాములపాడు పంచాయతీ కార్యదర్శి పి.నాగ శేషులు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎక్కడా లేనీ విధంగా ట్రాఫిక్ సమస్యతో మండల కేంద్రమైన పాములపాడులో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. కనుక కేజీ రోడ్డు కు ఇరువైపులా బస్టాండ్ ఏరియా, మెయిన్ రోడ్డుపై ఉన్న వ్యాపార షాపులు, తోపుడుబండ్లు, చికెన్ సెంటర్లు, పంచర్ కొట్లు, వెల్డింగ్ షాపులు, హెూటల్ లు, ఇతర షాపులు పోటాపోటీగా రోడ్డును ఆక్రమించడం జరిగిందని, దీని కార్యదంగా ప్రతిరోజు చాలాసార్లు ట్రాఫిక్ జామ్ అవుతున్నదన్నారు. కనుక దీనికి సంబంధించి అందరూ వారి యొక్క స్థలంలో కేటాయించిన, వారి యొక్క పరిధిలో ఉండవలెనని నోటీసుల ద్వారా తెలియజేయడమైనది అన్నారు. ప్రభుత్వ రోడ్డును ఆక్రమించడం చట్టరీత్యా నేరమన్నారు. వారు స్వచ్ఛందంగా తొలగించకపోతే, ప్రభుత్వ అధికారులు మరియు పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

## ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన వేంపేట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ



**పాములపాడు జనవరి-23 (రిపబ్లిక్ న్యూస్):-**
పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామపంచాయతీ మజారా గ్రామం సుంకులమ్మకొట్టాలలో పశు వైద్యశాల వైద్యాధికారి- పి.భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా వెటర్నరీ డాక్టర్- పి.భాస్కర్, గ్రామ సర్పంచ్- వై.మాణిక్యమ్మ లు మాట్లాడుతూ ఈ ఉచిత పశు ఆరోగ్య శిబిరంలో 16 ఎద్దులకు, 20గేదెలకు, 25దూడలకు నట్టల నివారణ మందులు తాపడం జరిగిందన్నారు. మరియు గొర్రెలకు, మేకలకు, కోళ్ళకు నట్టల నివారణ,అనారోగ్యంగా వున్న పశువులకు చికిత్స అందించడం జరిగిందన్నారు. 8చూడి పరీక్షలు కూడా నిర్వహించడం జరిగిందన్నారు. పిడుదుల నివారణ మందులు ఇవ్వడం జరిగిందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు మిని గోకులాలు,గడ్డి పెంపకం , ఇన్సూరెన్స్, 1962 పశు ఆరోగ్య సంచార వాహనం ,వాక్సినేషన్,టీఎంఆర్ దాణా ల గురించి రైతులందరికీ అవగాహన కల్పించడం జరిగిందన్నారు. రేపు పాములపాడు మండలంలోని, ఇస్కాల గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు వెటర్నరీ డాక్టర్ పి.భాస్కర్ తెలియజేశారు. ఈ అవకాశాన్ని రైతులందరూ, మరియు పసుపు లందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
ఈ ఉచిత పశు ఆరోగ్య శిబిరంలోవేంపెంట పశు వైద్యశాలఏ హెచ్ ఏ లు ప్రసన్న, కరిముల్లా,చాందినీ మరియు గోపాల మిత్ర భాస్కర్, రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్ వై. దానమయ్య, టిడిపి నాయకులు ఆదిరెడ్డి, తదితర నాయకులు, రైతులు పాల్గొనడం జరిగింది.

## 13వ రోజు పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహధారుడ్య పరీక్షలు

### కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 280 మంది అభ్యర్థులు ఎంపిక





నంద్యాల క్రైం, జనవరి 23, (రిపబ్లిక్ న్యూస్): పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లాకు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు ఏపీఎస్పీ రెండవ బెటాలియన్ లో 13వ రోజు దేహదారుఢ్య పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ దేహదారుఢ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు జిల్లా ఇన్చార్జ్ ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, దగ్గరుండి పర్యవేక్షించారు. గురువారం 600 మంది అభ్యర్థులను పిలిచారు. 411 మంది అభ్యర్థులు బయోమెట్రిక్ కు హజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఎత్తు, ఛాతీ వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు. అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. 1600 మీటర్ల పరుగు పరీక్షలో 298 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. 100 మీటర్ల పరుగు పరీక్షలో 174 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. లాంగ్ జంప్ లో 275 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 13 వ రోజు 280 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. ఈ కార్యక్రమంలో హెూంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డిఎస్పీలు, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, డిపిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వికసిత భారత్, స్వర్ణాంధ్ర 2047 సాధనలో లక్ష్యాల దిశగా

# 20 సూత్రాల కార్యక్రమం భాగస్వామ్యం వహిస్తుంది

**పేదరిక నిర్మూలన లక్ష్యంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పని చేస్తున్నాయి**

**పథకాల అమలులో అధికారుల పాత్ర కీలకం**

**ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ధ్యేయంగా సమిష్టిగా పనిచేద్దాం**

**వికసిత కర్నూలు గా తీర్చిదిద్దేందుకు అధికారులు దృష్టి పెట్టాలి**

**20 సూత్రాల కార్యక్రమం ఛైర్మన్ లంకా దినకర్**









**కర్నూలు, ప్రతినిధి జనవరి 23(రిపబ్లిక్ న్యూస్)** :ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంకల్పించిన వికసిత భారత్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధనలో 20 సూత్రాల కార్యక్రమం భాగస్వామ్యం వహిస్తుందని 20 సూత్రాల కార్యక్రమం ఛైర్మన్ లంకా దినకర్ తెలిపారు.. గురువారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో కేంద్ర ప్రాయోజిత పథకాలు మరియు ప్రాజెక్టుల అమలుపై 20 సూత్రాల కార్యక్రమం ఛైర్మన్ లంక దినకర్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు..సమీక్షలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా 20 సూత్రాల పథకం ఛైర్మన్ ఉపాధిహామీ, జల్ జీవన్ మిషన్, పి ఎం జి ఎస్ వై, పి ఎం ఏ వై, టిడ్కో, అమృత్, పీఎం సూర్యఘర్,పిఎం కిసాన్,పిఎం స్వానిధి, నేషనల్ గోకుల్ మిషన్, తదితర పథకాల అమలును లోతుగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు వికసిత్ భారత్ లక్ష్యంగా 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశంగా తీర్చిదిద్దేందుకు సంకల్పించారన్నారు.. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు కూడా స్వర్ణాంధ్ర సాధన -2047 లక్ష్యంగా ఒక విజన్ తో పనిచేస్తున్నారన్నారు.. వికసిత్ భారత్ లో స్వర్ణాంధ్రను భాగ్యస్వామ్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు, ప్రాజెక్టులు, రాష్ట్రంలో అమలవుతున్న వివిధ పథకాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాల పెంపు, పేదరిక నిర్మూలనే లక్ష్యంగా, అభివృద్దే తారక మంత్రంగా ఒక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నారన్నారు.. అభివృద్ధి, సంక్షేమం రెండింటిని సమానంగా తీసుకుంటో ఒక స్ఫూర్తితో పని చేస్తున్నారని, 20 సూత్రాల కార్యక్రమం ఈ కార్యక్రమంలో భాగస్వామ్యంతో పని చేస్తుందని ఛైర్మన్ తెలిపారు.. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాధనలో అధికారుల పాత్ర చాలా కీలకమన్నారు...వాస్తవాలు తెలిస్తేనే, పథకాల అమలు సక్రమంగా జరిగే అవకాశం ఉందని, సమీక్షలో పూర్తి వివరాలు తెలియచేయాలని ఛైర్మన్ అధికారులను కోరారు.. అంతిమంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ధ్యేయంగా సమిష్టిగా పనిచేద్దామని ఛైర్మన్ పేర్కొన్నారు..వికసిత కర్నూలు గా తీర్చిదిద్దేందుకు అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు.మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం అమలులో భాగంగా నిర్దేశించిన లక్ష్యాల మేరకు పేదలకు పనులు కల్పించాలని ఛైర్మన్ అధికారులను ఆదేశించారు..ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యం 99 లక్షల పని దినాలు కాగా, ఇప్పటివరకు 70 లక్షల 43 వేల పనిదినాలు కల్పించారని, రానున్న 70 రోజులలో పెండింగ్ లో ఉన్న 29 లక్షల పని దినాలను కల్పించి లక్ష్యాలను సాధించాలని ఛైర్మన్ డ్వామా పిడిని ఆదేశించారు.. అదే విధంగా ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో సగటున ఒక్కొక్క కుటుంబానికి 35 పని దినాలు కల్పించారని, రాష్ట్ర సగటు 46 శాతం ఉందని, మార్చి ఆఖరు నాటికి జిల్లాలో కూడా రాష్ట్ర సగటును చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. మెటీరియల్ కాంపోనెంట్ కు పెండింగ్ లో ఉన్న 52 కోట్ల రూపాయలను 70 రోజులలో ఖర్చు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ద్వామా పిడిని ఆదేశించారు..నిధులు ఏ మాత్రం వృధా కాకూడదని, లక్ష్యాల మేరకు కేటాయించిన నిధులను పూర్తిగా వినియోగించుకోవాలని ఛైర్మన్ ఆదేశించారు.. గత ఐదు సంవత్సరాలలో మెటీరియల్ కాంపొనెంట్ లక్ష్యాలు, ఎక్స్పెండిచర్ వివరాలను అందచేయాలని ఛైర్మన్ డ్వామా పిడిని ఆదేశించారు.. పెండింగ్ లో ఉన్న పశువుల షెడ్ లను కూడా త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.ప్రతి ఇంటికీ సురక్షితమైన మంచి నీరు అందించాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని ఛైర్మన్ పేర్కొన్నారు..జల్ జీవన్ మిషన్ కి సంబంధించి రాష్ట్రంలో గత ఐదేళ్లలో అస్తవ్యస్తంగా పనులు జరిగాయన్నారు....ఫంక్షనల్ హౌస్ హోల్డ్ ట్యాప్ కనెక్షన్లకు సంబంధించి డ్యాష్ బోర్డు లో నేషనల్ యావరేజ్ 16.7 శాతం ఉండగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యావరేజ్ 32 శాతం ఉన్నట్లు చూపించారన్నారు..పనులు పూర్తి కాకపోయినా పూర్తి అయినట్లు డ్యాష్ బోర్డు లో చూపించారని , ఈ అంశంలో ఎంక్వైరీ జరగాలన్నారు..ప్రాజెక్ట్ వ్యయం 26 వేల కోట్ల నుండి 70 కోట్లకు ఎందుకు వచ్చింది అని ఛైర్మన్ ప్రశ్నించారు.. పనులు ఏమాత్రం పూర్తి చేయకుండా పనులు పూర్తి చేసినట్లు, కేవలం ట్యాప్ లను బిగించి, పనులు పూర్తి చేసినట్లు చూపించారన్నారు..3, 45,790 హౌస్ హోల్డ్స్ కి గాను 1,96,658 ఇళ్లు పూర్తి చేశారని చెప్తున్నారని, ఏపి నియోజకవర్గాల్లో ట్యాప్ కనెక్షన్లు ఇచ్చారని వివరాలు ఇస్తే వెళ్లి చెక్ చేసి వాటి ద్వారా నీళ్లు వస్తున్నాయో లేదా అని పరిశీలిస్తామన్నారు.. కేవలం ట్యాప్ లు బిగిస్తే పనులు పూర్తయినట్లు కాదని ఛైర్మన్ పేర్కొన్నారు.. 100 శాతం ప్రతి ఇంటికి నీరు సరఫరా అయ్యే విధంగా అసెస్మెంట్ జరగాలన్నారు.. గతంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా జల్జీవన్ మిషన్ ను విజయవంతంగా పూర్తి చేయాలని ఛైర్మన్ అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి గ్రామీన్ సడక్ యోజన కి సంబంధించి పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఛైర్మన్ పంచాయతీ రాజ్ ఎస్ఈ ని ఆదేశించారు... పంచాయతీ రాజ్ కి సంబంధించిన రోడ్ ల పై గుంతలను పూడ్చేందుకు నిధులను కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్ ఎస్ఈ ఛైర్మన్ దృష్టికి తీసుకొని రాగా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తామని ఛైర్మన్ తెలిపారు.







.%హౌసింగ్% - గ్రామీణ , అర్బన్ అమలుకు సంబంధించి ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో భాగంగా 53 వేల 248 ఇళ్ళు శాంక్షన్ చేసి 38 వేల 996 ఇళ్ళు గ్రౌండ్ చేసి 21 వేల 207 ఇళ్ళు పూర్తి చేశారని వివరాలను ఇచ్చారని, ఇందులో ఎంతమంది లబ్ధిదారులు ఇంట్లో నివసిస్తునారని ఛైర్మన్ హౌసింగ్ పిడి ని ప్రశ్నించారు.. నివాసయోగ్యంగా ఉంటేనే ఇళ్ళు పూర్తయినట్లు పరిగణలోకి వస్తుందని ఛైర్మన్ స్పష్టం చేశారు..2019 సంవత్సరం ముందు ఎన్టీఆర్ హౌసింగ్ స్కీం కింద జిల్లాలో 25 వేల 624 ఇళ్లు శాంక్షన్ కాగా 5 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యాయని, గత ప్రభుత్వం మిగిలిన లబ్దిదారులను పట్టించుకోలేదని ఛైర్మన్ అన్నారు.. ఎన్టీఆర్ హౌసింగ్ కింద ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాల్సిన అవసరం ఉందని ఛైర్మన్ పేర్కొన్నారు.. ఒకసారి లబ్ధిదారుడు ఎన్రోల్ అయ్యాక మరల ఇల్లు శాంక్షన్ అయ్యే అవకాశం ఉండదన, అందువల్ల వారికి న్యాయం చేయాలని ఛైర్మన్ తెలిపారు.. అలాగే టిడ్కో ఇళ్లకు సంబంధించిన లబ్ధిదారులు ఇళ్లు మంజూరు అయి కూడా, ఇళ్ళ లోకి చేరక, ఇంటి అద్దెతోపాటు బ్యాంక్ ఇన్స్టాల్మెంట్ కట్టుకుంటూ చాలా ఇబ్బందులు పడుతున్నారని ఛైర్మన్ తెలిపారు. టిడ్ కో ఇళ్లకు మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని, ఇన్ఫ్రాస్ట్రక్చర్ అంటే కేవలం కరెంట్, నీరు, రోడ్లు మాత్రమే కాదని ముఖ్యంగా అక్కడ ఉండే లబ్ధిదారులకు రవాణా సదుపాయం ఉందా దగ్గరలో పాఠశాల, వైద్యశాల ఉందా ? అనే విషయాలను కూడా పరిశీలించి ఏర్పాటు చేయాలని ఛైర్మన్ అధికారులను ఆదేశించారు.

## జాతీయ రోడ్డు భద్రత 36 వ మాహొత్సవాలు, రహదారి భద్రతపై వాహనదారులకు అవగాహన సదస్సు

**డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంతకుమారి,**

**కర్నూలు ప్రతినిధి జనవరి 23 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూల్ నగరంలోని పాత బస్టాండ్ లో గల రాయలసీమ డ్రైవింగ్ స్కూల్లో జాతీయ రోడ్డు భద్రత 36 వ మాసోత్సవాలు, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంతకుమారి ఆదేశాల మేరకు. ఆర్టీవో పర్యవేక్షణలో ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్ల ఆధ్వర్యంలో బుధవారం రాయలసీమ డ్రైవింగ్ స్కూల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నూల్ ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దీన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సి సి బస్ యజమాన్యం, డ్రైవర్స్ మరియు క్లీనర్లు మ్యాక్సీ క్యాబ్ మరియు మోటార్ క్యాబ్ డ్రైవర్ల, ఆటో యూనియన్ నాయకులకు, ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీట్ బెల్ట్ ధరించడం పై, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్లోడ్ పై, ఓవర్ స్పీడ్, డ్రైవర్లు ప్రయాణికుల పట్ల మర్యాదపై సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్టీవో భరత్ చవాన్, కర్నూల్ ట్రాఫిక్ సిఐ మనసురుద్దీన్, లు మాట్లాడుతూ జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు నిర్వహించే రోడ్డు భద్రత మహొత్సవాల్లో భాగంగా వాహనదారులకు రహదారి భద్రతలో తీసుకోవలసిన జాగ్రత్తలపై




అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు, లైసెన్స్ కలిగి ఉండి మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనాదారులు లైసెన్స్ కలిగి ఉండి తప్పనిసరిగా సీట్ బెల్ట్ ను ధరించాలి, వాహనాదారులు మద్యం సేవించి వాహనాలు నడపకూడదన్నారు, అధిక వేగం రాష్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమన్నారు, ముఖ్యంగా వాహనాదారులు సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం ఎంతో ప్రమాదకరమన్నారు, అదేవిధంగా ఆటో రిక్షా లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని ఆటో డ్రైవర్లకు తెలియజేశారు. వాహనాదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఆర్



సి బుక్ ఇన్సూరెన్స్ పొల్యూషన్ తప్పనిసరిగా వాహనాల్లో ఉంచుకొని వాహనాలు నడపలనీ ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో భరత్ చావన్, కర్నూల్ ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దీన్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కె రవీంద్ర కుమార్, ఎస్ నాగరాజ నాయక్, ఎం వి సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు వి బాబు కిషోర్ ఎన్ గణేష్ బాబు, డాక్టర్ జెశన్ అహ్మద్, ట్రాన్స్పోర్ట్ హెడ్ కానిస్టేబుళ్లు చలపతి, వి విజయభాస్కర్, మరియు హోంగార్డులు, సూపర్ ట్రావెల్స్ యజమాని ఇబ్రహీం, అల్లా ట్రావెల్స్ యజమాని మహబూబ్ బాషా, సీసీ బస్ డ్రైవర్స్, సిఐటియు నాయకులు రవి, మైమూద్ ఆటో డ్రైవర్లు వాహనదారులు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 7వ తేదీన లక్ష డప్పులతో హైదరాబాదు మారు మ్రోగుతుంది

**ఎస్సీ వర్గీకరణ సాధన కచ్చితంగా జరుగుతుంది**

**వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గంగాధర్ శెట్టి**



**నంద్యాల టౌన్, జనవరి 23, (రిపబ్లిక్ న్యూస్):** వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని తాసిల్దారు కార్యాలయం వద్ద గురువారం రాష్ట్ర వ్యాప్తంగా మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో లక్ష డబ్బులతో ఫిబ్రవరి 7వ తారీఖున జరిగే కార్యక్రమానికి నంద్యాల జిల్లాలోని వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గంగాధర్ శెట్టి మాట్లాడుతూ మేము కూడా డప్పు నినాదాలు చేస్తామని మా వికలాంగుల సత్తా ఏదో నిరూపిస్తామని తెలిపారు. మా మద్దతు కూడా మా వికలాంగుల ఆత్మ ధైర్య బంధువు, ఆత్మబంధువు దేవుడు అయినటువంటి మందకృష్ణ మాదిగకి మేము ఖచ్చితంగా మద్దతు ఇచ్చి వెనక ఉంటామని మాకు చేతనైన కృషి చేస్తామని మా సత్తా ఏదో నిరూపిస్తామని గంగాధర్ శెట్టి అన్నారు. జై మందకృష్ణ మాదిగ నాయకత్వం వర్ధిల్లాలి, వికలాంగుల ఐక్యత వర్ధిల్లాలి ఫిబ్రవరి 7వ తేదీన లక్ష డప్పులతో హైదరాబాదు మారు మ్రోగుతుంది ఎస్సీ వర్గీకరణ సాధన ఖచ్చితంగా జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎస్సీ వర్గీకరణ చేయాలన్నారు. ఈ కార్యాక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా మహిళా అధ్యక్షురాలు గాయత్రి, ఎల్లమ్మ, పుష్పలత, ముక్తరునిసా, నాగమణి, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## సోషల్ మీడియా వినియోగం .. అనర్థాల పై అవగాహన

**అనవసరమైన లింకులు ఓపెన్ చేయొద్దు**

**- ఎస్సై జగన్మోహన్**

బండి ఆత్మకూరు, జనవరి 23, (రిపబ్లిక్ న్యూస్):- మితిమీరిన సోషల్ మీడియా వినియోగం పట్ల ప్రచారంతోపాటు అనర్థాలు లేక పోలేదని ఎస్సై జగన్మోహన్ విద్యార్థులకు సూచించారు. గురువారం స్థానిక రాఘవేంద్ర హైస్కూల్లో ఆయన విద్యార్థులకు సోషల్ మీడియా వినియోగం, రోడ్డు ప్రమాదాలు, సైబర్ క్రైమ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా విద్యార్థులు సోషల్ మీడియాలో జాగ్రత్తలు పాటించకపోతే ఇబ్బందులు పడాల్సి వస్తుందని సూచించారు. అలాగే మొబైల్ కి వచ్చే అనవసరమైన లింకులు ఓపెన్ చేయొద్దని అలాగే ఆడపిల్లలను స్కూల్లో గాని, గ్రామాల్లో గాని



**విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై జగన్మోహన్**

ఎవరైనా ఈవ్ టీచింగ్ కి పాల్పడిన, అసభ్యంగా ప్రవర్తించిన పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. వీటితోపాటు వాహన రాకపోకల సమయంలో ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. మోటార్ సైకిల్ పై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించి మీ ప్రాణాలను కాపాడుకోవాలన్నారు. చిన్నపిల్లలు బండి తోలుతుంటే వారి తల్లిదండ్రులు సంబర పడుతుంటారని కానీ వారికి తెలిసి తెలియని వయసులో మితిమీరిన వేగం, అవగాహన లేని డ్రైవింగ్ వల్ల ఎంతోమంది రోడ్డు ప్రమాదాల బారిన పడి ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు చిన్న పిల్లల చేతికి మోటార్ సైకిల్ ఇవ్వవద్దన్నారు. ఒకవేళ చిన్న పిల్లలు మోటార్ సైకిల్ డ్రైవింగ్ చేస్తూ కనిపిస్తే వారి తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బిజ్జం వెంకటసుబ్బారెడ్డి, ఎండి రోకియా బేగం, ఉపాధ్యాయ సిబ్బంది జయప్రకాశ్ రెడ్డి, సుధాకర్, నారాయణరెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేల్పనూరు పాఠశాలకు కుర్చీల వితరణ.




వెలుగోడు జనవరి 23 రిపబ్లిక్ న్యూస్ వెలుగోడు మండల పరిధిలోని వేల్పనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు సోమవారం నాడు 2009 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ కు చెందిన జి వేణుగోపాల్ రెడ్డి కుమారుడు జి భార్గవ్ వర్ధన్ రెడ్డి పాఠశాలకు అవసరమైన కుర్చీలను పాఠశాలప్రధానోపాధ్యాయుడు బాబా మస్తాన్ కు గురువారం నాడు అందించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులతో కలిసి జి వేణుగోపాల్ రెడ్డి ని సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబా మస్తాన్ మాట్లాడుతూ చదువుకున్న పాఠశాల మౌలిక వసతులు, అభివృద్ధి కోసం తమ వంతు సహాయం అందించడానికి పూర్వ విద్యార్థులు ముందుకు నాలుగు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీకాంత్ రెడ్డి, ఎమ్ శేషయ్య, ఓబులేష్, కే సుబ్బరాయుడు, సురేష్, వెంకటేశ్వర్ రెడ్డి, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యువనాయకుడి జన్మదిన వేడుకలు




కర్నూలు ప్రతినిధి జనవరి 23 (రిపబ్లిక్ న్యూస్) లోక్ సభ ఫ్లోర్ లీడర్ మరియు నంద్యాల యంపీ. శ్రీమతి డాక్టర్ బైరెడ్డి శబరమ్మ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మరియు రాష్ట్ర మంత్రివర్యులు అయినటువంటి శ్రీ నారా లోకేష్ బాబు పుట్టినరోజును బళ్లారి చౌరస్తాలోని శ్రీమతి డాక్టర్ బైరెడ్డి శబరమ్మ కటౌట్ దగ్గర కురువ శివ నారాయణ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. నారా లోకేష్ జన్మదిన కార్యక్రమం కల్లూరు మండలం పెద్దపాడు గ్రామంలో కురువ శివ నారాయణ ఆధ్వర్యంలో చికెన్ బిర్యానీ తో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది. యువ నాయకుడు నారా లోకేష్ బాబు 226 రోజులు దాదాపుగా 3200 కిలోమీటర్లు యువగళం పేరుతో పాదయాత్ర చేసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వాళ్ళ మనసులు గెలిచారని శివనారాయణ తెలిపారు. అలాగే ప్రతి ఒక్క రైతు కష్టాలు తెలిసిన వాడిగా భూ రీ సర్వే మొదలుపెట్టాడు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతూ తండ్రికి తగ్గ తనయుడిగా నిరూపించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కల్లె శివ, కురువ అశోక్, మూలగిరి లక్ష్మీనారాయణ, ములగేరి బియ్యం అశోక్, ఉల్చాల సుధాకర్, పెద్దపాడు యూత్ మొదలైన వారు పాల్గొన్నారు .

## ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధుడు మృతి



**కర్నూలు ప్రతినిధి జనవరి 23 (రిపబ్లిక్ న్యూస్)** ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధుడు మృతి సత్యనారాయణ వయసు 72 సంవత్సరములు కలెక్టర్ రిటైర్డ్ ఎంప్లాయ్ బి. క్యాంపు నివాసి చెందిన ఘటన కర్నూల్ లో చోటుచేసుకుంది. నేడు గురువారం 4:40 నిమిషాలకు కర్నూల్ మెడికల్ కళాశాల దగ్గర నందికొట్కూరు కు చెందిన AP 21Z0840 నెంబర్ బస్సు కర్నూలు నుంచి నందికొట్కూరు క వెళ్తుండగా కర్నూల్ మెడికల్ కళాశాల దగ్గర స్కూటీపై వెళ్తుండగా కర్నూల్ మెడికల్ కళాశాల దగ్గర ఆర్టీసీ బస్సుకు వెనుక టైరు కిందపడి మృతి చెందాడు. మృతుడికి సుమారు 72 సంవత్సరాలు ఉంటాయని స్థానికులు చెప్పారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలిస్తున్నారు. వివరాలు తెలియాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కర్నూల్ ట్రాఫిక్ సిఐ మనసురుద్దీన్ కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## బీజేపీ నేతను కలిసిన జీసెస్ సోల్జర్స్ మినిస్ట్రీస్ నాయకులు.




**కర్నూలు ప్రతినిధి జనవరి 23 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు లోని నరసింహ రెడ్డి నగర్ లో ఉన్న బీజేపీ కార్యాలయంలో 20 సూత్రాల కార్యక్రమం చైర్మన్ లంక దినకర్ ను జీసస్ సోల్జర్స్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పాస్టర్ జీ. రవికుమార్ కలిశారు. క్రైస్తవుల సమస్యలు పరిష్కరించాలని రవికుమార్ లంక దినకర్ ను కోరారు.

## గోవాలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ అధ్యయన పర్యటన పాల్గొన్న ఎం.పి బస్తిపాటి నాగరాజు





**కర్నూలు ప్రతినిధి జనవరి 23 (రిపబ్లిక్ న్యూస్)** వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజా పంపిణీ పై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ గురువారం గోవాలో అధ్యయన పర్యటన నిర్వహించింది.. ఈ పర్యటన లో స్టాండింగ్ కమిటీ సభ్యుడైన కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు..ఇందులో భాగంగా కమిటీ చైర్మన్ కనిమొళి కరుణానిధి అధ్యక్షత న సభ్యులు బ్యాంకర్ల తో సమావేశం నిర్వహించి, బ్యాంకింగ్ రంగంలో వినియోగదారుల హక్కులను కాపాడడం అనే అంశం పై చర్చించారు.. ఈ సమావేశంలో వినియోగదారుల వ్యవహారాల శాఖ, ఆర్థిక సేవల విభాగం మరియు ప్రధాన బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు..

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన పాణ్యంఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి.



**పాణ్యం, జనవరి,23,01,రిపబ్లిక్ న్యూస్,:** పాణ్యం,సుమారుగా 8,89,392/- ల రూపాయల చెక్కులను అందజేయడం జరిగింది.గౌరు చరిత రెడ్డి పంపిన లబ్ధిదారుల పేర్లు మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన చెక్కుల వివరాలు..మాదిగ తిరుపాలు 2,00,000/- ప్రభావతమ్మ 2,84,035/-బోయ కలావతమ్మ, 84,928,/-రోళ్ళాపాడు రంగమ్మ 81,101/- షేక్ షా వలి 69,445/-విమల 1,69,883/-ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బతుకులపై ఆశలు.. నేటి కథ...

# జీవనంపై ఆందోళనలు...

**ఓటు బ్యాంక్ రాజకీయ కుట్రలో భాగం...**
**నమ్మించడం తేలిక...ఆచరణలో శూన్యం..**
**ప్రజల ఆధారం పొదుపు గ్రూప్ లు...**
**చివరకు పొదుపు గ్రూపుల్లో దోపిడీ...**
**ప్రశ్నిస్తే తొలగింపు,భజన కొడితే పదవులు...**
**ఇదే నేటి పొదుపు గ్రూపుల్లో జరుగుతున్న విధానం.**



**కర్నూలు ప్రతినిధి జనవరి 23 (రిపబ్లిక్ న్యూస్)**
ఒక చిన్న గ్రామంలో కొందరు మహిళలు తమ జీవితాన్ని మెరుగుపర్చేందుకు "పొదుపు గ్రూపు" పేరిట సొంత పొదుపు ప్రణాళికను ప్రారంభించారు.ప్రతి నెలా వాళ్ళు కొంత నగదు మొత్తాన్ని సొంతంగా పొదుపు చేసేవారు.ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఒకరినొకరు ఆర్థికసహాయం చేస్తారు.ఇది వారికే కాకుండా వారి కుటుంబాలకు కూడా ఆశల నినాదంగా మారింది.కానీ ఆ గ్రామంలో ఒక దురాగత పెద్దమనిషి పొదుపు గ్రూపుల విధానం తెలుసుకుని,తన ప్రయోజనాల కోసం దాన్ని వాడుకోవాలని భావించాడు.వారికీ సంబందించిన మహిళలను గ్రూపులో చేర్చాడు.వారితో ఇతర సభ్యులను నమ్మించి కుటుంబ సభ్యుల పేరుతో పెద్దమొత్తంలో డబ్బును ఋణంగా తీసుకున్నాడు.మొదట్లో మంచి మాటలతో మిగతా సభ్యులను నమ్మబలికాడు.దీంతో అతనిని పూర్తిగా నమ్మారు.వారి నమ్మకాన్ని ఆసరా చేసుకొని ఋణం చెల్లించకుండా నిలిపివేశారు.ఈ దుర్మార్గంను బయటపెట్టకుండా పొదుపు,బ్యాంక్ అధికారులను తన పదవీతో బెదిరింపులకు పాల్పడ్డాడు. దీంతో అధికారులు అతనిని ఏమి చేయలేక మిగతా సభ్యులను వేధించడం ప్రారంభించారు.ఇలాంటి పరిస్థితిలో గ్రూప్ సభ్యులకు అప్పుడు అర్థం అయింది.గ్రూప్ లో దోపిడీ జరిగింది అని,అప్పు తీసుకున్న పెద్దమనిషిని ప్రశ్నించారు.పెద్దమనిషిని ప్రశ్నించిన మహిళలను తన పదవీతో రాజకీయ కుట్రలు చేసి,వారిని తొలగిస్తామని ఇబ్బందులకు గురిచేయడంతో మహిళలు ఆందోళనకు గురయ్యారు.నమ్మిన పెద్దమనిషి ఇంతగా అవినీతికి పాల్పడడంతో గ్రామంలోని మహిళలు మనోవేదన చెందారు.ఏదిఏమైనా అతనికి బుద్ధిచెప్పాలని నిర్ణయం చేసుకున్నారు. గ్రామంలో ఆ పెద్దమనిషి ఏర్పాటుచేసే సమావేశాలకు మహిళలు హాజరుకాకుండా బహిష్కరించారు. మహిళలు హాజరుకాకపోవడంతో సమావేశాలు విఫలం చెందాయి.ఈ విషయం పెద్దమనిషి పార్టీ పెద్దలకు చేరింది.అప్పుడు ఆ పార్టీ పెద్దలు గ్రామ పెద్దమనిషి విధానాలపై ప్రత్యేకంగా నిఘా పెట్టారు.నిఘాతోపాటుగా గ్రామ పెద్దకు తెలియకుండా గ్రామంలోని మహిళలను కలిసి విచారించారు.ఆనాడు మహిళలు చెప్పిన నిజాలను విన్న నాయకులు నిర్ఘాంతపోయారు.పార్టీ పేరు చెప్పుకొని,అవినీతికి పాల్పడుతున్న పెద్దమనిషిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుని అతనిని పార్టీ నుండి సస్పెండ్ చేశారు. ఘటన జరిగిన తరువాత గ్రామంలోని మహిళలు పార్టీ పెద్దలతో చర్చిస్తూ...పార్టీపై మాకు అభిమానం...కాని పార్టీ పేరుతో అవినీతి,అక్రమాలు,తమను దోపిడీ చేస్తే మాత్రం సహించం అని సూటిగా మాట్లాడారు.మహిళల ఆవేదన గుర్తించిన పార్టీపెద్దలు నేటి నుండి గ్రామంలో ప్రజలకు అన్యాయం జరిగితే నేరుగా మాకు పిర్యాదు చేయండి.అలాంటి వారిపై తప్పకుండ చర్యలు తీసుకుంటాం అని హామీ ఇవ్వడంతో మహిళలు సంతృప్తి చెందారు. ఆనాటి నుండి మహిళలు ఎంతో సీరియస్గా వ్యూహాలు అమలు చేసుకున్నారు.అవినీతికి పాల్పడుతున్న నాయకులను దైర్యంగా నిలదీయడంతో ఆ గ్రామంలోని పొదుపు గ్రూప్ లో అవినీతి అంతరించిపోయింది.అప్పటి నుండి గ్రామంలోని ప్రజలు పొదుపు గ్రూపుల ద్వారా తమ అప్పులు తీర్చుకుని, వారితోపాటు గ్రామాన్ని అభివృద్ధి చేసుకున్నారు.

**సారాంశం :**

**నాయకులను గుడ్డిగా నమ్మడం కాదు... వారి ఆలోచనలను గుర్తించాలి.ప్రశ్నించాలి. అవినీతి ఎక్కడ జరిగిన దైర్యంగా నిలదీయాలి.దోపిడీ నుండి తమను తాము కాపాడుకోవాలి.అప్పుడే ప్రజలోకం ప్రశాంతంగా జీవిస్తుంది.**

## వేంపెంట గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ , మానవ వనరుల శాఖ మంత్రి నారాలోకేష్ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన

### సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు అంతర్జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు

పాములపాడు జనవరి 23 (రిపబ్లిక్ న్యూస్):- పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయకులు ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు పుట్టిన రోజు సందర్భంగా సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు %ఁ% అంతర్జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు అధ్యక్షతన,మాజీ సర్పంచ్ టేకూరి. రామ సుబ్బమ్మ ఆధ్వర్యంలో గ్రామ నాయకుల, కార్యకర్తల, గ్రామ ప్రజలందరి మధ్యన భారీ కేకును కట్ చేసి, ఒకరికి ఒకరు తినిపించుకొని, సంతోషంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. లోకేష్ బాబు యువగళం పాదయాత్ర ద్వారా ప్రజలకు మరింత దగ్గర అయ్యారని,విద్యా ప్రామాణిక నాణ్యత పెంచారని,ఇలాగే ప్రజలకు ఎల్లవేళలా మంచి సేవ చేయాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నట్లు మాజీ సర్పంచ్ టేకూరి.రామ సుబ్బమ్మ తెలియజేశారు. నారా లోకేష్ బాబు ఇటువంటి మంచి మంచి మంత్రి పదవులనే కాదు, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి



దిశా,నిర్దేశం, అభివృద్ధికి పాటుపడే విధంగా ముఖ్యమంత్రిగా ఎదగాలని అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజ్, ఎంపీటీసీ-నాగలక్ష్మమ్మ, సాగు నీటి సంఘం డిసి- వైస్ ప్రెసిడెంట్ ఆల్ఫ్రెడ్, వేమా రెడ్డి,మాజీ ఎంపీటీసీ శివ కుమార్,బోనాల భాస్కర్, నెత్తికొప్పుల రత్నాకర్,డీలర్ మధు,చిన్నస్వామి ఆచారి,గోవిందయ్య ఆచారి, గోపాల్, రమేష్ రెడ్డి,గా%శీ%డ్ల భాస్కర్, చిరంజీవి గౌడ్, ఎస్.వేమారెడ్డి, నాగేశ్వర నాయక్, కుటుంబరావు గౌడ్,చంద్ర,గూడెం మణిరాజు, జనసేన శేషు, దార ప్రసన్న,బోనపల్లె సురేష్,మద్దూరు ప్రసాద్, రాజయ్య,కిరణ్, సుబ్బారావు,రాజేష్, బోనపల్లె వినయ్, విశ్వనాథం, చిన్న హుస్సేనయ్య, రాధ కృష్ణ, నాయుడు, ప్రసాద్, కృష్ణ, రామచంద్రుడు,తదితరులు పాల్గొన్నారు.





# నేటి యువతకు ఆదర్శం నారా లోకేష్

మహానంది, జనవరి 23, (రిపబ్లిక్ న్యూస్): తండ్రి లోని మంచితనాన్ని పునికి పుచ్చుకొని కష్టాల్లో ఉన్నవారికి అడిగిన వెంటనే సాయం చేసే ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను మహానందిలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మహానంది గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పాశం వెంకటరాజు, సివి సుదర్శన్ రెడ్డి, కుంచపు రమణ, లక్ష్మీనారాయణ యాదవ్, బి కే స్వామి రెడ్డి, కుంచపు కృష్ణమూర్తి, మహిళా విభాగం నాయకులు ఉమాదేవి, పద్మజ తదితరులు కేక్ కట్ చేసి నారా లోకేష్ జన్మదిన వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతూ అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. పేద ప్రజలకు అండగా ఉంటున్న నారా లోకేష్ తీరు నేటి యువతకు ఎంతో ఆదర్శం అని కొనియాడారు.

ప్రజా రిపబ్లిక్



## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమాలు





నంద్యాల క్రైం, జనవరి 23 (రిపబ్లిక్ న్యూస్): జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నంద్యాల జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్ల పరిధులలో పాఠశాల, కళాశాలలో సంబంధిత పోలీసు అధికారులు వారి సిబ్బంది సహాయంతో రోడ్డు ప్రమాదాల నియంత్రణ కొరకు అవగాహన కార్యాక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీసు అదికారులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చాలా మంది వాహనదారులు రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారు. హెల్మెట్ ధరించకపోవడం మరియు ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడంతో ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. ట్రాఫిక్ రూల్స్‌పై చాలా మందికి అవగాహన ఉంది. కానీ నిర్లక్ష్యంతో పాటించడం లేదు. ప్రధానంగా హెల్మెట్ ధరించకపోవడంతో అనేక మంది మరణిస్తున్నారు. జిల్లాలో పోలీసు అధికారులు స్కూళ్లు, కాలేజీలతో పాటు ముఖ్యమైన కుడల్లలో ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్నారు. రోడ్డుప్రమాదాలను తగ్గించడమే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖా పనిచేస్తుందని కావున వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్,రోడ్డు భద్రత నిభందనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సైబర్ క్రైమ్ నేరాల గురించి మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే లింక్‌లపై క్లిక్ చేసేటప్పుడు లేదా డౌన్‌లోడ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. వ్యక్తిగత సమాచారాన్ని లేదా ఓటీపీలను ఎవరితోనూ పంచుకోకూడదు. మొబైల్ దొంగతనం, సైబర్ క్రైమ్, ఫేక్ లోన్ యాప్స్ మోసాల గురించి వివరించి, వాటిని ఎలా ఎదుర్కోవాలో ముందస్తు జాగ్రత్తలను వివరించారు.

### అవగాహన కార్యక్రమాల వివరాలు

ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా ఆధ్వర్యంలో మున్సిపల్ టౌన్ హాల్, బండి ఆత్మకూరు ఎస్ఐ జగన్ మోహన్ రాఘవేంద్ర పబ్లిక్ స్కూల్, గడివేముల ఎస్ఐ నాగార్జున రెడ్డి రాజరాజేశ్వరి స్కూల్, ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్, ఇన్స్పెక్టర్ రాము ప్రభుత్వ పాఠశాల నందు, బేతంచర్ల ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు ఆర్.ఈ.ఏ.డి కాలేజీ, సిరివెళ్ల ఇన్స్పెక్టర్ వంశీధర్ విమల హై స్కూల్ యర్రగుంట్ల, బ్రాహ్మణకోట్కూర్ ఎస్ఐ తిరుపాల్ మోడల్ స్కూల్, ఆళ్లగడ్డ ఎస్ఐ నాగీణ కె.పి.జి హై స్కూల్ నందు, డోన్ ఎస్ఐ మమత మోడల్ స్కూల్, కొత్తపల్లి ఎస్ఐ కేశవ గవర్నమెంట్ హై స్కూల్, ఉయ్యాలవాడ ఎస్ఐ వెంకటేశ్వర్లు మోడల్ స్కూల్, .రుద్రవరం ఎస్ఐ భూపాలుడు జడ్.పి.హెచ్.స్కూల్, ముచ్చుమర్రి ఎస్ఐ జడ్.పి.హెచ్, ఆళ్లగడ్డ రూరల్ ఎస్సై హరిప్రసాద్ కందుకూరు మోడల్ హై స్కూల్ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

## భూ సేకరణ నష్టపరిహార పెంపును పరిశీలిస్తాం

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల, జనవరి 23, రిపబ్లిక్ న్యూస్ :- జాతీయ రహదారి 340 సి ప్యాకేజీ కింద పెండింగ్ లో ఉన్న నష్టపరిహార పెంపును పరిశీలిస్తామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో పెండింగ్ లో ఉన్న భూ సేకరణ క్లెయిమ్స్ ల నష్టపరిహార పెంపు విషయంపై జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ తో కలిసి సమీక్షించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ 340 సి ప్యాకేజీ కింద జూపాడుబంగ్లా మండలం మండ్లేమ్ గ్రామానికి సంబంధించి 20.26 ఎకరాలలో 49 భూ సేకరణ బాధితులకు సంబంధించిన క్లెయిమ్స్ లకు సంబంధించిన నష్టపరిహార పెంపు అంశంపై పరిశీలిస్తామన్నారు. జాతీయ రహదారులు, భూ సేకరణ అధికారులు, సంబంధిత రైతులు వివరించిన అంశాలను పరిగణలోకి తీసుకొని నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కోల్పోయిన స్ట్రక్చర్లు, దెబ్బతిన్న పంటలు, కమర్షియల్ పంటలు తదితరాలన్నీ సంబంధిత తాసిల్దార్ నుండి నివేదికలు తెప్పించుకుని పరిశీలిస్తామన్నారు. ప్రజా ప్రయోజనాలకు సంబంధించి జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూములకు రిజిస్ట్రేషన్, మార్కెట్ ధరలను తీసుకొని ధరలను నిర్ధారిస్తామన్నారు. ఈ క్రమంలోనే భాగంగా 49 భూ సేకరణ బాధితులకు సంబంధించిన క్లెయిమ్స్ ల నష్టపరిహార పెంపు కూడ నిశితంగా పరిశీలిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎన్హెచ్ తాసిల్దారులు ఆల్ఫ్రెడ్, సువర్ణ, ఎన్ హెచ్ అధికారులు, బాధిత రైతులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా కలెక్టర్‌కు అవార్డు



కర్నూలు ప్రతినిధి జనవరి 23 (రిపబ్లిక్ న్యూస్) కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషాకు 2024 సంవత్సరానికి బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డ్ లభించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి.గత ఏడాది బాపట్ల జిల్లా కలెక్టర్గా 2024 సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో అత్యుత్తమ పనితీరు కనపరిచినందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డుకు రంజిత్ బాషాను ఎంపిక చేసింది.

## కేరింతలు, ఉత్సాహంతో నంది బాలోత్సవాలు..

### విజయవంతంగా ముగిసిన నంది బాలోత్సవాలు..
### పలు సాంస్కృతిక నృత్య కార్యక్రమాల్లో పాల్గొన్న 5 వేల మంది విద్యార్థులు..



నంద్యాల జనవరి 23 (రిపబ్లిక్ న్యూస్) : నంద్యాల జిల్లా కేంద్రంలో నంది బాలోత్సవాలు ఉత్సాహభరితాంగా.. కేరింతలు కేకల మధ్య ఉల్లాసంగా జరిగాయి.. రెండు రోజులపాటు నిర్వహించిన నంది బాలోత్సవాలు విజయవంతంగా ముగిశాయి.. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వివిధ పాఠశాలలకు చెందిన 5వేల మంది విద్యార్థులు రెండు రోజులపాటు పలు రకాల ప్రదర్శనలలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.రెండవ రోజు జరిగిన నంది బాలోత్సవాలలో ఫ్యాన్సీ డ్రెస్, క్లాసికల్ డాన్స్ జానపద నృత్యము, దేశభక్తి గీతాలు, జానపద గీతాలు, కోలాటం, మట్టితో బొమ్మలు తయారీ, స్పెల్బీ, మ్యాప్, క్విజ్, మెమోరి టెస్ట్,తెలుగు, ఇంగ్లీష్ లో ఉపన్యాసం, పద్యం, పద్యభావం,తదితర కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభకను కనపరిచారు. ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందిన విద్యార్థులకు డిఇఓపి జనార్దన్ రెడ్డి ఇండస్ ఆసుపత్రి ప్రముఖ వైద్యులు కార్డియాలజిస్ట్ డాక్టర్ క్రాంతి చైతన్య పలువురు చేతులమీదుగా మెమెంటోలు ప్రశంస పత్రాలు అందజేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి పి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మార్గదర్శకంగా నంది బాలోత్సవాలు ఉండబోతున్నాయని పేర్కొన్నారు నంద్యాల జిల్లాలో కనివిని ఎరగని రీతిలో నంది బాల ఉత్సవాలు రెండు రోజులపాటు జరిగాయని ఈ బాలసవాల్లో ఎంతోమంది విద్యార్థులు పాల్గొనడం అభినందనీయమన్నారు జిల్లాకే గర్వకారణంగా ఉందని బయట ఉన్న విద్యార్థుల కూడా ఈ కార్యక్రమం ద్వారా ఉత్తేరణ చెంది భవిష్యత్తులో ఎక్కువమంది విద్యార్థులు పాల్గొనడానికి ఉపయోగపడుతుందన్నారు ఇలాంటి కార్యక్రమాల్లో తాను కూడా భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు బాలోత్సవాల వద్ద వచ్చిన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నంది బలోత్సవాల నిర్వాహకులు శంకరయ్య,మౌలాలి,భాస్కర్ రావు,లక్ష్మణ్, ప్రసాద్ గోపాల్, ఎం ఆర్ నాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వృద్దుడు మృతి



నంద్యాల క్రైం, జనవరి 23, (రిపబ్లిక్ న్యూస్): నంద్యాల రైల్వేస్టేషన్ నందు నందిపల్లి రైల్వే స్టేషన్ వైపు రెండవ ప్లాట్ ఫారం పై గుర్తు తెలియని వృద్దుడు మృతి చెందారు. సుమారు 60 సంవత్సరాల వయస్సు గల సాధువు రూపంలో ఉన్న వృద్ధుడు గురువారం ఉదయం 07.30 గంటలకు సమయంలో మృతి చెందిన మనిషి బిక్షాటన వలన జీవిస్తూ ఉన్నట్లు, తెలియని ఆనారోగ్య సమస్యల వలన కానీ లేదా ఇతర కారణాల వలన గాని చనిపోయినట్లు తెలుస్తుందని రైల్వే పోలీసులు తెలిపారు. చనిపోయిన మనిషి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేనందున పేరు, ఊరు, ఇతర వివరాలు తెలియరాలేదని పేర్కొన్నారు. మృతుడి ఆచూకి తెలిసిన వారు ఎస్- 9490081633, 9440627653, హెడ్ కానిస్టేబుల్ ఖలీల్ -9490081633 నెంబర్లకు సమాచారం తెలియజేయాలని పోలీసులు కోరారు.

## కృష్ణా జలాల కేటాయింపు వ్యవహారం

### ఎపి పిటిషన్‌పై ఫిబ్రవరిలో విచారిస్తాం

### సుప్రీం ధర్మాసనం స్పష్టీకరణ




న్యూఢిల్లీ, జనవరి 23( రిపబ్లిక్ న్యూస్) :ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య కృష్ణా జలాల కేటాయింపు వ్యవహారంలో ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై ఫిబ్రవరిలో విచారణ చేపడతామని సుప్రీంకోర్టు తెలిపింది. కృష్ణా ట్రైబ్యునల్ నీటి పంపకాల విషయంలో గురువారం సర్వోన్నత న్యాయస్థానంలో ఏపీ ప్రభుత్వం మెన్షన్ చేయడంతో.. ఈ మేరకు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్ సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం నిర్ణయం తీసుకుంది. కృష్ణా ట్రైబ్యునల్‌కు సంబంధించి మూడు రాష్ట్రాల మధ్య పంపకాలు 2014కు ముందే పూర్తయిన నేపథ్యంలో రాష్ట్ర విభజన తర్వాత ఏపీ, తెలంగాణ మధ్య నీటి పంపకాల వ్యవహారాన్ని తేల్చాలని 2023 అక్టోబరులో కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసింది. అంతకుముందే తెలంగాణ ప్రభుత్వం కృష్ణా ట్రైబ్యునల్‌ను ఆశ్రయించింది. తెలంగాణ భూ భాగంలోనే కృష్ణా నది ఎక్కువగా ప్రవహిస్తోందని.. అందుకని తెలంగాణకు కృష్ణా జలాల్లో 70 శాతం వాటా ఇవ్వాలని ట్రైబ్యునల్‌ను కోరింది. లేదంటే వ్యవహారం తేలే వరకు రెండు రాష్ట్రాలకు 50శాతం చొప్పున నీటి కేటాయింపులు చేయాలని ట్రైబ్యునల్‌లో తెలంగాణ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసింది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై ఇప్పటికే ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆ పిటిషన్‌పై విచారణ కొనసాగుతుండగానే మరోసారి కృష్ణా ట్రైబ్యునల్ తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో ప్రత్యేకంగా ఏపీ ప్రభుత్వం మెన్షన్ చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్ సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు ఈ విషయాన్ని ప్రస్తావించింది. ఫిబ్రవరి 19 నుంచి కృష్ణా ట్రైబ్యునల్ విచారణ ప్రారంభం కానున్న నేపథ్యంలో అంతకుముందే తాము దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై వాదనలు విని తీర్పు ఇవ్వాలని ఏపీ కోరింది. అందుకు అనుగుణంగా స్పందించిన ధర్మాసనం.. ఫిబ్రవరి 13న మధ్యాహ్నం 2 గంటలకు వాదనలు వింటామని తెలిపింది. ఆ మేరకు తెలుగు రాష్ట్రాలు, కేంద్రం సిద్ధంగా ఉండాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

## మహానందిలో ఇన్కమ్ టాక్స్ అడిషనల్ కమిషనర్ పూజలు



మహానంది, జనవరి 23, (రిపబ్లిక్ న్యూస్): ఆదాయపు పన్ను శాఖ అడిషనల్ కమిషనర్ శ్రీకాంత్, హైదరాబాద్ ఐఆర్ఎస్ మంజుధర్ మహానందిలో గురువారం పూజలు నిర్వహించారు. స్వామి వారి దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ సూపరింటెండెంట్ అంబటి శశిధర్ రెడ్డి స్వాగతం పలికారు. ఈ మేరకు వారు శ్రీ కామేశ్వరీ దేవి, శ్రీ మహానందీశ్వర స్వామి వార్లను దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం వేద పండితులు వారికి ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు

## 6న ఎపి కేబినేట్ భేటీ

అమరావతి జనవరి 23( రిపబ్లిక్ న్యూస్) :ఏపీ మంత్రివర్గ సమావేశం ఫిబ్రవరి 6న జరుగనుంది. ఉదయం 11 గంటలకు సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సమావేశం జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయం సర్క్యులర్‌ను జారీ చేసింది. ఈ సందర్భంగా ఫిబ్రవరి 4వ తేదీ సాయంత్రంలోగా ప్రభుత్వ శాఖల అధికారులు ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదం కోసం పంపాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ సమావేశంలో కీలక అంశాలను చర్చించి ఆమోదం తెలుపనున్నారు.

## మైనార్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్

### రూ. 40.22 కోట్లు విడుదల -2024-2025కు ట్యూషన్ ఫీజు చెల్లింపులు

### రాష్ట్ర న్యాయ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి



అమరావతి జనవరి 23( రిపబ్లిక్ న్యూస్) : రాష్ట్రంలోని మైనారిటీ విద్యార్థులకు 2024-2025 విద్యా సంవత్సరానికి ఫీజు రీయింబర్స్ మెంట్ కింద ట్యూషన్ ఫీజు చెల్లింపులకు రూ. 40.22 కోట్లు మొత్తాన్ని విడుదల చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గురువారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. మైనారిటీ సంక్షేమ శాఖ బడ్జెట్ అంచనాలలో భాగంగా ప్రస్తుత విద్యా సంవత్సరం ఫీజు రీయంబర్స్ మెంట్ కింద ఖర్చును తీర్చడానికి 2024-25 బడ్జెట్ ఎస్టిమేట్ నుండి, త్రైమాసిక నియంత్రణను సడలించి, బడ్జెట్ విడుదల చేయడం జరిగిందన్నారు. ముస్లిం మైనారిటీ విద్యార్థుల కోసం రూ. 37.88 కోట్లు, క్రిస్టియన్ మైనార్టీ విద్యార్థుల కోసం రూ. 2.34 కోట్లు మొత్తం రూ. 40.22 కోట్లు మొత్తాన్ని ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. మైనార్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ కింద ట్యూషన్ ఫీజు చెల్లింపులకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ముస్లిం మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ల ద్వారా అర్హులైన మైనారిటీ విద్యార్తులకు విడుదలచేయబడతాయని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

## 25న జాతీయ ఓటర్ల దినోత్సవం

బండి ఆత్మకూరు, జనవరి 23, (రిపబ్లిక్ న్యూస్): - ఈనెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని తహసిల్దార్ పద్మావతి ఆదేశించారు. ఇందులో భాగంగా తహసిల్దార్ కార్యాలయం నుంచి గురువారం ఒక ప్రకటన జారీ చేశారు. జిల్లా కలెక్టర్ ,ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 25న నిర్వహించబోయే 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయా గ్రామాల బూతు లెవెల్ ఆఫీసర్లు ప్రజలు ప్రజాప్రతినిధులతో ప్రతిజ్ఞ చేయించాలన్నారు. అలాగే 90 సంవత్సరాలు పైబడిన ఓటర్లను శాలువలతో ఘనంగా సన్మానించాలని ఆమె సూచించారు. కొత్తగా ఓటు హక్కు పొందిన యువతీ యువకులకు ఓటర్ కార్డు డౌన్లోడ్ చేసి ఇవ్వాలని తహసిల్దార్ తెలిపారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com